
AKHANDA BHOOMI
అఖండ భూమి
సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు,
నియోజకవర్గం ఇన్చార్జీలు,మండల విలేకరులు కావలెను.
జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
కొత్తవారికి అవకాశం కలదు.
మరిన్ని వివరాలకు వెంటనే సంప్రదించండి.

యం. ఈశ్వరయ్య గారు
ఇట్లు
అఖండ భూమి
చీఫ్ ఎడిటర్
కర్నూలు జిల్లా,
ఆంధ్రప్రదేశ్
సెల్: 9441626873,, 8333857773

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02, సంచిక : 243 కర్నూలు : ఛీఫ్ ఎడిటర్ ఈశ్వరయ్య సెల్ : 9441626873, 8333857773, 11 సెప్టెంబరు 2024 పేజీలు : 8, వెల : రూ. 2

Eswaraiah : Cheif-Edit or Published : Kurnool, nandyala, ananthapuram, Prakasam, bapatla, gunturu, Alluri sitaramaraj, Ambedkar Kona sema, East Godavari, West Godavari, Kakinada, anakapalli,

## పెళ్లి రోజైనా వరద సహాయక చర్యల్లోనే సీఎం చంద్రబాబు..

### సర్‌ప్రైజ్ ఇచ్చిన భువనేశ్వరి



## ఏపీ నుంచి బెంగాల్ వెళ్లే లారీలు 3 రోజుల పాటు బంద్.. ఎందుకంటే..?

పశ్చిమ బెంగాల్ **(అఖండ భూమి)**





## హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ **(అఖండ భూమి)**

హుస్సేన్ సాగర్‌లో గణేష్ నిమజ్జనాలను నిషేధించాలంటూ మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ మేరకు ఆ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు వద్దని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. గతేడాది ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని రిక్వెస్ట్ చేశారు. అదేవిధంగా 'హైడ్రా'ను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని కోరారు. పూర్తి వాదనలు విన్న ధర్మాసనం గత ఆదేశాల

## హైడ్రా తరహాలో ' 'ఆపరేషన్ బుడమేరు"

### మంత్రి నారాయణ

విజయవాడ **(అఖండ భూమి)**

బుడమేరులో ఆక్రమణలపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే 'హైడ్రా' తరహాలో "ఆపరేషన్ బుడమేరు" చేపడతామని ఏపీ సీఎం చంద్రబాబు నిర్ణయించారు.






## ఏలేరు వరద ముంపుపై..

### అధికారులతో డిప్యూటీ సీఎం వీడియోకాన్ఫరెన్స్!

కాకినాడ జిల్లా **(అఖండ భూమి)**

ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులతో.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ముంపుకు గురైన ఏలేరు ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలను వేగవంతం చేయాలని, రైతులకు భరోసాను కల్పించాలని అధికారులను ఆదేశించారు పవన్. ఏలేరు వరద ముంపుకు ప్రభావితమైన 21 మండలాల్లో ఉన్నటువంటి 152 గ్రామాలలో సహాయక చర్యలను వేగవంతం చేయడంతో పాటు వారికి అవసరమైన వైద్య సదుపాయాలపై దృష్టి పెట్టాలని





## ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఆనవాయితీ..

### ఇప్పుడు వద్దంటే ఎలా: ఎమ్మెల్యే రాజాసింగ్

హైదరాబాద్ **(అఖండ భూమి)**



## ముమ్మాటికీ సైకో జగన్ పన్నిన కుట్రే అది..

మంత్రి లోకేశ్ సెన్సేషనల్ ట్వీట్

విజయవాడ **(అఖండ భూమి)**

ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలు ఢీకొట్టిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఇప్పటికే ఘటనను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం విచారణ ఆదేశించింది. ఉద్దేశపూర్వకంగానే బ్యారేజీ గేట్లను ఢీకొట్టినట్లుగా ప్రాథమిక



## ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ

వరదల్లో దెబ్బతిన్నఎలక్ట్రానిక్ వస్తువులకు రిపేర్ అంశంపై చర్చ
సామాజిక బాధ్యతతో కంపెనీలు ముందుకు రావాలని,
ఆయా వస్తువుల స్పేర్‌పార్ట్స్ డిస్కౌంట్‌పై ఇవ్వాలని సీఎం

విజయవాడ**(అఖండ భూమి)**



ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో బుడమేరు వాగు పొంగడం తో భారీ వరదలు వచ్చాయి. దీంతో వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులు అయ్యారు. అలాగే కొన్ని రోజులు తాము కష్టపడి సంపాదించుకున్న వస్తువులు, వాహనాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నటీలో తడిచిపోయాయి. దీంతో వరద బాధితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమస్యపై దృష్టి సారించిన సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం.. ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వరదల్లో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ వస్తువులకు రిపేర్ అంశంపై చర్చ సామాజిక బాధ్యతతో కంపెనీలు ముందుకు రావాలని, ఆయా వస్తువుల స్పేర్‌పార్ట్స్ డిస్కౌంట్‌పై ఇవ్వాలని సీఎం సూచించారు.

దీనిపై కంపెనీల వారీగా హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి.. అదనంగా టెక్నీషియన్లను నియమించుకోవాలని.. వీలైనంత త్వరగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## మా డిమాండ్ నెరవేర్చితే మోడీ లక్ష్య సాధనకు మా సంపూర్ణ సహకారం..

### సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ**(అఖండ భూమి)**

బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ భారీ రుణభారం తెలంగాణకు సవాల్‌గా మారిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు.

ఇవాళ ప్రజాభవన్‌లో 16వ ఆర్థిక సంఘం బృందం



# హైడ్రా తరహాలో ‘ ‘ఆపరేషన్ బుడమేరు”

మంగళవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులపై నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు. బాధితులకు ఆహారం, తాగునీరు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని, మరో రెండు రోజుల వరకు వరద ప్రాంతాల్లోని నీటిని తాగొద్దని.. తాము పంపిణీ చేసే నీటిని మాత్రమే తాగాలని బాధితులకు మంత్రి సూచించారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా నిత్యం వైద్యారోగ్య శాఖ ప్రజలను అప్రమత్తం చేస్తోందన్నారు. దాదాపు 77 వేల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించామని, అతి త్వరలోనే అన్ని విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరిస్తామని తెలియజేశారు. వరద ముంపు ప్రాంతాల్లో లక్షా యాభై వేల మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని అన్నారు. మరో రెండు రోజుల్లో ముంపు ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక విజయవాడలోని అనేక ప్రాంతాల్లో వరద ముంపుకు కారణం అయిన బుడమేరులోని ఆక్రమణలను యుద్ధ ప్రాతిపదికన తొలగించేందుకు ‘ఆపరేషన్ బుడమేరు’ చేపడతామని అన్నారు.

# ఏలేరు వరద ముంపుపై..

## అధికారులతో డిప్యూటీ సీఎం వీడియోకాన్ఫరెన్స్!

అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు.దీంతో పాటు వరదల వల్ల ఎవరికీ ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలను చేపట్టాలని, అలాగే ప్రాణ నష్ట నివారణ చర్యలను చేపట్టాలని అధికారులకు పవన్ సూచించారు.

కాగా.. నిన్న కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు ముంపు ప్రాంతాల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటించి, నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ముఖ్యంగా ఏలేరు దిగువన గల సుద్దగడ్డ వాగుకు వరద పెరగడం వలన స్థానికంగా ఉన్న కాలనీలు వరద నీటిలో మునిగిపోగా.. ఈ ప్రాంతాలను పవన్ స్వయంగా పడవలో వెళ్లి పరిశీలించారు. ఇక్కడి ఎమ్మెల్యేగా సుద్దగడ్డ వాగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని స్థానికులకు పవన్ హామీ ఇచ్చారు.ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపి, తగిన సూచనలు ఇస్తున్నామని అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

# ముమ్మాటికీ సైకో జగన్ పన్నిన కుట్రే అది..

విచారణలో వెల్లడైంది. బోటు యజమానులైన రామ్మోహన్, ఉషాద్రిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ క్రమంలోనే జరిగిన ఘటనపై మంత్రి నారా లోకేష్ ట్విట్టర్ వేదికగా ఫైర్ అయ్యారు. ‘అధికారం అండగా సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి 50 మందిని చంపేశారు. 5 గ్రామాలను నామరూపాలు లేకుండా చేశారు. అదే ప్లాన్ ప్రకారం ఇసుక పడవలతో ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీకొట్టి కూల్చేసి, విజయవాడతో పాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలను నామరూపాలు లేకుండా చేసి, లక్షలాది మంది ప్రజలు జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైంది. ప్రకాశం బ్యారేజీని పడవలతో కూల్చేయాలనే కుట్ర ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే, ప్లాన్ అమలు చేసింది వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేష్. తమ కుట్రలు బయట పడకుండా వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ విష ప్రచారం చేస్తుంది సైకో జగన్ ముఠా’ అంటూ లోకేష్ ట్వీట్ చేశారు.

## మా డిమాండ్ నెరవేర్చితే మోడీ లక్ష్య సాధనకు

# మా సంపూర్ణ సహకారం..

సమావేశమైంది. చైర్మన్ అరవింద్ పనగారియా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశాన్ని కేంద్ర ఆర్థిక సంఘం దృష్టికి తీసుకువెళ్లారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు తీసుకుందని దీంతో రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం రుణాన్ని తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

అలా అయితే మోడీకి సహకరిస్తాం..

గత ఆర్థిక సంవత్సరం చివరినాటికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణ భారం రూ. 6.85 లక్షల కోట్లకు చేరుకుంటే ఇందులో బడ్జెట్ రుణాలతోపాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో రుణాన్ని రీ స్ట్రక్చర్ చేసే అవకాశం ఇవ్వాలని, లేదా అదనపు ఆర్థిక సహాయాన్ని అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు తగినంత సహాయం అందిస్తే దేశాన్ని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో తమ వంతు బాధ్యతను నెరవేరుస్తామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41% నుంచి 50%కి పెంచాలని కోరారు. ఈ డిమాండ్‌ను నెరవేర్చితే దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోడీ ఎంచుకున్న లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తామని, తెలంగాణను ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

సెంట్రల్ స్కీమ్స్ కఠిన నిబంధనలతో ఇబ్బందులు : భట్టి

సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కేంద్ర పథకాల కఠిన నిబంధనల కారణంగా వాటి ప్రయోజనాలు పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాలు తమ అవసరాలు కనుగుణంగా సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్‌లను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కల్పించాలన్నారు. సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కోరారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉన్నదన్నారు. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయం మధ్య పెద్ద అంతరం ఉందన్నారు. ఈ క్రమంలో మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని భట్టి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఏపీ నుంచి బెంగాల్ వెళ్లే లారీలు 3 రోజుల పాటు బంద్.. ఎందుకంటే..?

ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 11 నుంచి మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు పంపవద్దని అసోసియేషన్ తెలిపింది. ఈ నెల 11, 12, 13 తేదీల్లో మూడు రోజులపాటు పశ్చిమ బెంగాల్‌లో అక్కడి అసోసియేషన్‌లు లారీల బంద్‌కు పిలుపునిచ్చాయి. దీంతో ఈ బంద్ కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించిన ఏపీ లారీ ఓనర్స్ అసోసియేషన్ మూడు రోజుల పాటు ఏపీ నుంచి బెంగాల్ కు లారీలు పంపవద్దని నిర్ణయించింది. కాగా ఈ బంద్ ప్రభావంతో ఏపీ, బెంగాల్ తో పాటు తెలంగాణ రాష్ట్రాల్లో కూడా నిత్యావసరాల సరుకుల పై ప్రభావం పడే అవకాశం ఉంది. అలాగే కూరగాయల ధరలు కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఆనవాయితీ..

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వినాయక నిమజ్జనాలపై ప్రస్తుతం అందరి దృష్టి ఉంది. ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి ట్యాంక్ బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదని.. పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు ట్యాంక్ బండ్ పై ఎక్కడికక్కడ ఐరన్ కంచె తో పాటు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కాగా దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ఈ ఇష్యూపై ఎమ్మెల్యే రాజా సింగ్ స్పందించారు. ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని.. నగర ప్రజలకు ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం ఆనవాయితీగా వస్తుందన్నారు. నిజంగా హైకోర్టు ఆదేశాలు అమలు చేస్తే.. గణేష్ విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలని రాజాసింగ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాగా ఈ ఇష్యూపై ఈ రోజు హైకోర్టు కీలక తీర్పును ఇచ్చింది. ట్యాంక్ బండ్ లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై నిషేధం విధిస్తూ గత సంవత్సరం హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని.. చెరువుల పరిరక్షణ హైడ్రా బాధ్యత కాబట్టి ప్రతి వాదిగా హైడ్రాను చేర్చాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టివేసింది. అలాగే నిమజ్జనంపై 2021లో ఇచ్చిన తీర్పు కొనసాగుతుందని తెలిపారు.

## పెళ్లి రోజైనా వరద సహాయక చర్యల్లోనే సీఎం చంద్రబాబు.. -సర్‌ప్రైజ్ ఇచ్చిన భువనేశ్వరి

విజయవాడ (**అఖండ భూమి**)

విజయవాడలో బుడమేరు సృష్టించిన బీభత్సం వేల కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. వరదల ధాటికి పట్టణంలోని పలు కాలనీలు నీట మునిగాయి. దీంతో ప్రజలంతా ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన ప్రభుత్వ యంత్రాంగం వరద సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఇక సీఎం చంద్రబాబు వరదలను సైతం లెక్క చేయకుండా గత 10 రోజుల నుంచి ప్రతి కాలనీలో తిరుగుతూ ప్రజలకు ధైర్య చెబుతున్నారు. పని ఒత్తిడి కారణంగా ప్రజా సేవలకే అంకితం అయన ఇంటికి వెళ్లకుండా విజయవాడ కలెక్టరేట్లో బస చేస్తున్నారు. ఇవాళ చంద్రబాబు, భువనేశ్వరిల పెళ్లి రోజు అయినా సీఎం వరద సహాయక చర్యల్లోనే తలమునకలై ఉన్నారు. దీంతో భర్తను కలిసేందుకు భువనేశ్వరి కలెక్టరేట్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ధర్మపత్ని భువనేశ్వరితో సీఎం చంద్రబాబు కాసేపు ముచ్చటించారు. అనంతరం తిరిగి ఆయన పనుల్లో నిమగ్నమయ్యారు. ఆ వెంటనే అధికారులతో టెలి కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. కాగా, గత పెళ్లి రోజున చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్నారు. ఈసారి ఆయన వరద సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

## హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

సమయంలో ‘హైడ్రా’ లేదని ఇప్పుడెలా ప్రతివాదిగా ఆ సంస్థను చేరుస్తామని ఆక్షేపించింది. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. అదేవిధంగా ఆ పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు లైన్ క్లియర్ అయింది.

## బుడమేరు గండ్ల పాపం గత ప్రభుత్వానిదే: సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు

బుడమేరు(**అఖండ భూమి**)



బుడమేరుకు గండ్ల పాపం గత వైసీపీ ప్రభుత్వానిదేనని సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.మంగళవారం ఆయన బుడమేరుకు గండ్లు పడిన ప్రాంతాన్ని మంత్రి నిమ్మల రామానాయుడితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుడమేరును పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వర్షాలు, వరదలు వచ్చాయని తెలిపారు. బుడమేరుకు పడిన గండ్లను పూడ్చేందుకు కొన్ని రోజుల నుంచి శ్రమిస్తూనే ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బుడమేరు పెద్ద ఎత్తున కబ్జాలకు గురైందని.. ఆ కారణంగానే విజయవాడ పట్టణం వరదలతో అతలాకుతలమైందని తెలిపారు.

## ప్రయాణికుల ముందే తన్నుకున్న ఆర్టీసీ బస్ డ్రైవర్లు

విజయవాడ (**అఖండ భూమి**)




ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన ఆర్టీసీ బస్ డ్రైవర్లు, విధులను మరిచిపోయి ప్రయాణికుల ముందే తన్నుకున్నారు. విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ లో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాల్లోకి వెళితే.. తాను నిలపాల్సిన చోట నీవెందుకు బస్సును నిలిపావంటూ జమ్మలమడుగు బస్సు డ్రైవర్ మీద కళ్యాణదుర్గం బస్ డ్రైవర్ పై అసభ్య పదజాలంతో దాడికి దిగాడు. బస్ ఇంజిన్ ఆన్ లో ఉండగానే ఇద్దరు డ్రైవర్లు కొట్టుకోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. కాగా జరిగిన ఘటనను సీరియస్ గా తీసుకున్న అధికారులు ఇద్దరికీ మెమోలు జారీ చేసి, చర్యలు తీసుకున్నారు.

# బట్ట పనుకులలో బొజ్జ గణపయ్య నిమజ్జనం
## ఆటపాటలతో ఊరేగింపు

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

వినాయక చవితిని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా గణనాథుడును ప్రతిష్ఠించి మూడు రోజులపాటు భక్తి భావంతో ఆధ్యాత్మిక శోభ కలిగే విధంగా పూజలు నిర్వహించి వివిధ గ్రామాల్లో విఘ్నేశ్వరుని నిమజ్జనం చేశారు. మండలంలో భట్ట పనుకుల, గన్నర్లపాలెం గ్రామాల్లో సోమవారం వినాయకుడి ఊరేగింపు భక్తి భావంతో, ఆధ్యాత్మిక శోభతో అత్యంత వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ముందు గా గ్రామాల్లోకబడ్డీ ,కోకో, కుర్చీలు ఆట, వివిధ రకాలైన డాన్సులు నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు కూడా ప్రధానంగా చేశారు .అనంతరం గ్రామాల్లో ఉన్న యువత యువకులు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ వివిధ నృత్యాలతో డీజే సౌండ్ లతో గణనాథుని ఊరేగింపు నిర్వహించి వాగుల్లో నిమజ్జ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యువత టీ రమేష్ జె రమణబాబు జి రాము ఎస్ రాజేష్ ఎస్ గాంధీ ఎస్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు





# బొంతువలస ఘాట్ రోడ్ లో రాకపోకలు కు ఆటంకం
## కొండ చరియలు ఇరిగిపడి

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

కొయ్యూరు, జీకే వీధి మండలాల సరిహద్దులో ఉన్న బొంతువలస ఘాట్రోడ్లో కొండ చరియలు విరిగి పడటంతో ఆ రహదారులు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అల్పపీడనం కారణంగా గత నాలుగు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ఘాట్రోడ్లో కొండ చరియలు విరిగిపడడంతో చెట్లు రాళ్లు మట్టి రోడ్డుకు అడ్డంగా ఉండిపోయాయి. కొయ్యూరు మండల వాసులు చింతపల్లి పాడేరు వంటి ప్రాంతాలకు వెళ్లేందుకు ఎక్కువగా ఈ రహదారిగానుల ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు కానీ రోడ్డుకు అడ్డంగా మట్టి చెట్లు అడ్డంగా ఉండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అధికారులు స్పందించి పడిపోయిన చెట్లను రాయులను మట్టిని తొలగించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు




# జీవో నెంబర్ 85 ని వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలి.
## డాక్టర్ ప్రవీణ్ కుమార్. డాక్టర్ ప్రతిమ.

తుగ్గలి **(అఖండ భూమి)**

ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు,జీవో . 85కి వ్యతిరేకంగా తమ ఆందోళనను వ్యక్తం చేస్తూ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు పత్తికొండ డివిజియన్ డాక్టర్స్ అందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహించారు.,తుగ్గలి పిహెచ్సి సి డా ప్రవీణ్ కుమార్, డా ప్రతిమ

వైద్యుల మాట్లాడుతూ ఈ జీవో . ద్వారా, తమ మూడేళ్ల సర్వీసు అర్థం లేకుండా పోయింది. ఇలా అకస్మాత్తుగా జీవోను మార్చడం అన్యాయం అని, తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని అన్నారు. గత రెండు నెలలుగా జీవో 85 రద్దు చేయమని అన్ని అధికారులకు, శాసనసభ్యులకు అర్జీలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు నిరాశ వ్యక్తం చేశారు.

కోవిద్ -19 సమయంలో మా జీవితాలను ప్రమాదంలో పెట్టి సేవలు అందించినప్పటికీ, ఇప్పుడు జీవో . 85 ద్వారా పీజీ అవకాశాలు తగ్గించడం అన్యాయమని, ఇది ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సేవలను ప్రభావితం చేస్తుందని అన్నారు. అందువల్ల జీవో నెంబర్ 85 ను వెంటనే రద్దు చేయాలని తెలిపారు. లేకపోతే దశలవారీగా ఆందోళన చేయాల్సి ఉంటుందని తెలిపారు.




# గణేష్ ఉత్సవాల కు గాదె మధుసూదన్
## 10.000 నగదు అందజేత

పిట్టల వాని పాలెం **(అఖండ భూమి)**

బాపట్ల నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి పిట్టలవానిపాలెం మండల గోకరాజు నల్లిబోయిన వారిపాలెం లో రెడ్ల రామ మందిరము నందు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు 10,000 నగదును అందించగా గాదె యువసేన నాయకులు దేగల రవి రెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ గ్రామ పెద్దలకు అందజేశారు



# చెముడులంక హైస్కూల్ కు
## రూ.20 వేలు విలువ గల నూతన ప్రింటర్ ను
## బహుకరించిన పూర్వ విద్యార్థులు.

ఆలమూరు**(అఖండ భూమి)**

ఆలమూరు మండలం చెముడులంక శ్రీ తిర్నాతి సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఈ స్కూల్లో 1991-92 సం.లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం నూతన ప్రింటర్ ను అందజేశారు. గతంలో ఈ పూర్వ విద్యార్థి బృందం పాఠశాలలో తమ ఆత్మీయసమ్మేళనం జరుపుకున్న సందర్భంలో స్కూల్ కి బహుకరించిన ప్రింటర్ పాడైపోయిందని తెలియడంతో వీరు మరలా రూ.20వేలతో నూతన ప్రింటర్ ను కొనుగోలు చేసి బుధవారం హైస్కూల్ హెడ్ మాష్టారుకి అందజేశారు. దీనితోపాటు తమ బ్యాచ్ కు చెందిన సహచర మిత్రుడు మడికి గ్రామ వాస్తవ్యుడు ఆత్రేయపురపు వాసు హఠాన్మరణం చెందాడని తెలుసుకున్న పూర్వవిద్యార్థి బృందం రూ.60 వేలను సేకరించి దివంగత మిత్రుడి ఇద్దరు ఆడ పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు. మంచి కార్యక్రమాలు చేస్తున్న పూర్వ విద్యార్థి బృందాన్ని హైస్కూల్ హెడ్ మాష్టారు ఎం.శివరాం కుమార్, పాఠశాల విద్యా కమిటీ, పలువురు నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నాగిరెడ్డి వెంకటరత్నం, దూలం సత్తిబాబు, ఓలేటి నారాయణరావు, గొడవర్తి సురేష్, రాయుడు చిన్న, నాగిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి స్కాలర్షిప్ పరీక్ష
## 'ఆంతే 2024' కు
## దరఖాస్తుల ఆహ్వానం

కాకినాడ జిల్లా **(అఖండ భూమి)**

జాతీయస్థాయిలో నీట్, జేఈఈ పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు తర్ఫీదు నిచ్చే శిక్షణా కార్యక్రమానికి స్కాలర్షిప్లు పొందేందుకు నిర్వహించే ప్రతిభా పరీక్ష 'ఆంతే 2024" కు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్టు సంస్థ ప్రతినిధులు తెలిపారు . ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రతిష్టాత్మకంగా వరుసగా 15వ సంవత్సరం నిర్వహిస్తున్న ఈ పోటీ పరీక్ష ద్వారా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నూరు శాతం స్కాలర్షిప్ ఇవ్వడంతో పాటు ఫ్లోరిడాలోని కెనడీ స్పేస్ సెంటర్ ను సంప్రదించే అవకాశాన్ని ఆకాష్ కల్పిస్తున్నట్టు డిప్యూటీ డైరెక్టర్ మార్కెటింగ్ హెడ్ తెలిపారు. ఈ మేరకు కాకినాడలోని భాస్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణలో వారు పాల్గొని వివరాలు వెల్లడించారు. అక్టోబర్ 19 నుంచి 27 వరకు ఈ పోటీ పరీక్ష ఆన్లైన్లోనూ, ఆఫ్లైన్లోనూ నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఏడు నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులంతా ఈ పోటీ పరీక్షకు హాజరు కావచ్చునని తెలిపారు గత ఏడాది 16 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాసినట్టు తెలిపారు. నీట్, జేఈఈలలో జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించడంలో తమ విద్యార్థులు ముందంజలో ఉన్నారని, దేశంలో ప్రతిష్టాత్మకమైన సంస్థగా దాదాపు 300 పైగా బ్రాంచ్ లు కలిగి వేల సీట్లు ప్రతి ట తామ విద్యార్థులు విజయం సాధిస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ బ్రాంచ్ ద్వారా కూడా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు.ఆంతే 2024 అక్టోబర్ 19-27, 2024 మధ్య భారతదేశంలోని 26 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మోడ్లలో జరుగుతుంది. టాప్ స్కోరర్లు నగదు అవార్డులను కూడా అందుకుంటారు. ఆంతే ఆఫ్లైన్ పరీక్షలు 2024 అక్టోబర్ 20 మరియు 27 తేదీలలో దేశవ్యాప్తంగా ఆకాష్ ఇన్స్టిట్యూట్లోని 315 పై గల కేంద్రాలలో ఉదయం 10:30 నుండి 11:30 వరకు నిర్వహించబడతాయి. ఆన్లైన్ పరీక్షలను అక్టోబర్ 19 నుండి 27, 2024 వరకు ఎగ్జామ్ విండో సమయంలో ఎప్పుడైనా నిర్వహించవచ్చు. విద్యార్థులు తమకు అనుకూలమైన ఒక గంట స్లాట్ను ఎంచుకోవచ్చు. ఆంతే మొత్తం 90 మార్కులతో ఒక గంట సమయపు పరీక్ష గా ఉంటుంది మరియు విద్యార్థుల గ్రేడ్ మరియు స్ట్రీమ్ ఆకాంక్షల ఆధారంగా 40 బహుళ-ఎంపిక ప్రశ్నలను కలిగి ఉంటుంది. ఫలితాలు ఆంతే వెబ్సైట్ %ఖత్ష్త్రవ.ఖుఎఖంష్ట్ర.ఖఎ.ఱఅ%లో అందుబాటులో ఉంటాయి. ఈ సమావేశంలో స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి ఎస్ మూర్తి , స్టేట్ బిజినెస్ హెడ్ నిషాంత్ మిశ్రా, అకాడమిక్ హెడ్ మని శేఖర్, బ్రాంచ్ హెడ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# నూకరాయి తోట పాఠశాల భవనం చూడతరమా!
## అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందన శూన్యం

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**

దేశానికి స్వతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మన్య ప్రాంతంలో అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడ అనే చందంగా దర్శనమిస్తున్నాయి . ప్రభుత్వాలు ఎన్ని మారిన విద్యలో వినూత్న మార్పులు తీసుకొచ్చేందుకు వేలాది కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వాటితో విద్య తో పాటు పాఠశాల లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ప్రకటనలు వరకే పరిమితిమవుతున్నాయి కానీ అభివృద్ధిలో మాత్రం కార్యరూపం దాల్చడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో అతి మారుమూల అభివృద్ధి చెందని బూధ రాళ్ల పంచాయతీ పరిధిలో గల నూకరాయి తోట గ్రామంలో ఉన్న పాఠశాల భవనం చూస్తే మన్యంలో అభివృద్ధి ఏ మేరకు అమలు అవుతుందో ఇట్టే అర్థమవుతుందని పలువురు వ్యాఖ్యనిస్తున్నారు పాఠశాల భవనం రేకులు పూర్తిగా శిథిలమై ఊడిపోయిన పెచ్చులతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో పాఠశాల భవనం దర్శనమిస్తున్న అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పాఠశాల అభివృద్ధి చేయమని అనేకసార్లు సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నూకరాయి తోట గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని అప్పటివరకు పాత భవనాన్ని మరమత్తులు చేసి విద్యార్థులు యొక్క కష్టాలు తీర్చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు




# కలెక్టర్ ఆదేశాలు గురుకుల కళాశాలకు వర్తించవా?

జి.మాడుగుల **(అఖండ భూమి)**

ప్రకృతి విలయం వాళ్ళ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అన్ని యాజమాన్య పాఠశాలలను జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ గురుకుల కళాశాలల లో అమలు కావడం లేదని సిబ్బంది ఆవేదన చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో అల్లూరు జిల్లా కలెక్టర్ అన్ని యాజమాన్య పాఠశాలలు, కళాశాలకు సెలవులు ప్రకటిస్తున్నప్పటికీ గురుకులం పరిధిలో పనిచేస్తున్న కళాశాలకు మాత్రం సెలవు వర్తించదని తప్పకుండా సిబ్బంది విధులకు హాజరుకావాలని ప్రిన్సిపల్ లు ఆదేశాలు జారీ చేసి, కళాశాలను యధాతధంగా నిర్వహించడం విడ్డూరంగా ఉందని అధ్యాపక బృందం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరు జిల్లాలో వాతావరణ శాఖ హెచ్చరిక అన్ని యాజమాన్య పాఠశాల లు కళాశాలలో సోమవారం, బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్టు దినేష్ కుమార్ ప్రకటించినప్పటికీ స్థానిక గురుకుల కళాశాల మాత్రం యధావిధిగా తరగతులు నిర్వహించామని, జిల్లా కలెక్టర్ ఆదేశాలు తమ కళాశాల కూడా వర్తించేలా చూడాలని గురుకుల జిల్లా ప్రెసిడెంట్ .ఎల్ కొండ బాబు,

వైస్ ప్రెసిడెంట్ కె .గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ.జి.రాజు స్టేట్ సెక్రెటర్ ఓ.పోతురాజు, ఎల్.పోతురాజు లు డిమాండ్ చేశారు.




## వరద బాధితులకు ఆర్థిక సహాయం.



తుగ్గలి **(అఖండ భూమి)**
వరద బాధితులకు స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ లో గత 20 రోజులుగా విజయవాడ, కృష్ణా, గోదావరి పరిసర ప్రాంతాల్లో పెను తుఫాను ప్రభావంతో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. అందులో భాగంగానే తుగ్గలి మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ తరపున సుమారు తొమ్మిది లక్షల రూపాయలు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం బాబుకు తుగ్గలి మండల టిడిపి కన్వీనర్ తిరుపాల్ నాయుడు మరియు టిడిపి బృందం కలిసి వరద బాధితులకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. శ్యాంబాబు మాట్లాడుతూ వరద బాధితులకు తుగ్గలి మండలం తరపున ఇంత మొత్తం రావడం అభినందనీయమని పేర్కొన్నారు.

## వీలుపర్తి మాజీ సర్పంచ్ ఏడువాక జోగారావు మృతి
## నివాళులర్పించిన ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి

వేపాడ **(అఖండ భూమి)**



మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వీలుపర్తి గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు ఏడువాక జోగారావు సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈయన గతంలో సర్పంచ్ గా రెండు పర్యాయాలు, ఎంపీటీసీ సభ్యులుగా రెండు సార్లు ఎన్నికై గ్రామానికి విశేష సేవలందించారు. మొదటి నుంచి టీడీపీలోనే కొనసాగుతూ మండలంలో మంచి గుర్తింపు పొందిన జోగారావు మృతి పట్ల పలువురు నాయకులు నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లు శానాపతి లీలా అప్పారావు, గోకేడ అచ్చంనాయుడు (మద్దాలు),గోకేడా నాగ భూషణం పలువురు టీడీపీ వైసీపీ నాయకులు, అభిమానులు నివాళులర్పించారు

## ఆక్రమణల్లో ఆర్ అండ్ బి స్థలాలు.

యస్ రాయవరం.**(అఖండ భూమి)**



మండలంలోని అడ్డురోడ్డు నుండి రేవుపోలవరం వెళ్ళే రహదారిలో కొరుప్రోలు వద్ద రోడ్లు భవనాల శాఖకు చెందిన స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. కొరుప్రోలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ వైయస్సార్ విగ్రహం మొదలుకొని ఎన్టీఆర్ బొమ్మ వరకు ఆక్రమణదారులు పాకలు బడ్డీలు ఏర్పాటు చేసుకున్నారు. జీవనోపాధికై ఏర్పాటు చేసుకుంటే పర్వాలేదు కాని మద్యం అమ్మకాలకు ఈ బడ్డీలు పాకలు ఏర్పాటు చేయడం శోచనీయం. బంగారమ్మపాలెం వద్ద ఎన్ ఏవోబి తో పాటు,రేవుపోలవరంలో సాయి మెరైన్ వంటి కంపెనీలు, రేవుపోలవరం బీచ్ కు వెళ్ళే సందర్శకులతో పాటు సుమారు పది గ్రామాలకు వెళ్ళే మార్గం కావడంతో అనునిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డు ఆక్రమణలకు గురికావడంతో షాపుల వద్ద వాహనాలు అడ్డుగా నిలిపి ఉంచడం మూలంగా విద్యార్థులకు, ప్రయాణీకులకు తీవ్రమైన అంతరాయం ఏర్పడుతుంది. గ్రామానికి చెందిన ఒక మహిళ అయితే ఏకంగా కల్వర్టు పైనే దర్జాగా పర్మినెంట్ గా రేకుల షెడ్డు వేసుకుని మద్యం వ్యాపారం చేయడం గమనార్హం. అయినప్పటికీ ఆర్ అండ్ బి అధికారులకు చీమ కుట్టినట్లయినా లేకపోవడం గమనార్హం. ఇప్పటికైన అధికారులు స్పందించి తక్షణం ఆక్రమణలు తొలగించి ప్రజల ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుకుంటున్నారు.

## దోమల నివారణతో వ్యాధుల నియంత్రణ.
## -సర్పంచ్ గుణ్ణం రాంబాబు.

ఆలమూరు **(అఖండ భూమి)**



దోమల నివారణతో వ్యాధుల నియంత్రణ సాధ్యమని ఆలమూరు మండలం గుమ్మిలేరు గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు అన్నారు. బుధవారం గుమ్మిలేరు గ్రామంలో చొప్పెల్ల పిహెచ్ సి వైద్య సిబ్బందితో కలిసి జ్వర సర్వే నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాచిన నీరు త్రాగాలని వైద్య సిబ్బంది సూచించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి సూచనలు చేసి, మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పొంగి ప్రవహిస్తున్న పాపమ్మ చెరువు
## వారం రోజులుగా పారుతున్న అలువు
## ఆశాజనకంగా ఖరీఫ్ వరి పంట

వేపాడ **(అఖండ భూమి)**





మండలంలోని నీలకంఠ రాజపురం శివారు భర్తవానిపాలెం రెవెన్యూ పరిధిలో గల పాపమ్మ చెరువులో పుష్కలంగా వర్షపు నీరు చేరడంతో పాటు గత వారం రోజులుగా అలువు పారుతూ వస్తోంది. ప్రతి ఏడాది ఈ చెరువు ఆయకట్టుకు సంబంధించి పుష్కలంగా వర్షపు నీరు చేరడంతో పాటు వరి పంట కూడా బాగా పండుతూ వస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అదే మాదిరిగా ఈ ఏడాది కూడా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాపమ్మ చెరువులో పుష్కలంగా నీరు చేరడంతో అలువు పారుతుండడంతో ఈ ఏడాది కూడా వరి పంట పుష్కలంగా పండే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. ఇదిలా ఉండగా ఒక పక్క అలువు పారుతుండగా మరో పక్క చేపల వేట కూడా జరుగుతోంది. దాంతో పలు గ్రామాలకు చెందిన చేపల ప్రియులు వలలు తెచ్చి చేపలను పట్టడం నిత్యకృత్యంగా మారింది.

## మారిక గిరిజనుల సమస్యలపై ఎమ్మెల్యే కోళ్ళకు వినతి పత్రం
### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోళ్ళ

వేపాడ **(అఖండ భూమి)**



మండలంలోని కరకవలస శివారు గిరిశిఖర మారిక గ్రామం సమస్యలపై గ్రామానికి చెందిన కొంతమంది గిరిజన యువత బుధవారం ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి స్వగృహానికి వెళ్ళి వినతి పత్రం సమర్పించారు. దశాబ్దాల తరబడి పెండింగ్ లో ఉన్న తారు రోడ్డు నిర్మాణం, ఇంటింటికీ కుళాయిలు, పోడు వ్యవసాయానికి సబ్సిడీపై ఋణాలు, గిరిజన పోడు పట్టాలు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గిరిజనులు ఎమ్మెల్యే కోళ్ళకు నివేదించారు. వీటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఫోన్లో సంభాషిస్తూ తక్షణమే గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే కోళ్ళ మారిక గిరిజనులతో మాట్లడుతూ మీరు నివేదించిన సమస్యలన్నింటిని త్వరలో పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గిరిజనులకు భరోసా ఇచ్చారు. మారిక గిరిజనులతో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు, కరకవలస టీడీపీ నేత సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## మడుతూరు గ్రామంలోబాలింతలు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ



అచ్యుతాపురం**(అఖండ భూమి)**
మడుతూరు గ్రామంలో గల రెండు అంగన్వాడీ కేంద్రాల నందు గౌరవ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారు ఆదేశాలతో ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలకు సరఫరా చేస్తున్న పౌష్టికాహారం కిట్లను కూటమి నాయకుల చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన బాలబాలికలను ఈ సమాజానికి అందించాలని అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలందు గత ఐదు సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా మరియు రక్షణ గేటు లేక చంటి పిల్లలు పడుతున్న ఇబ్బందులను గౌరవ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి పాల సంఘం అధ్యక్షులు శనివాడ ఆనందరావు ,వార్డ్ మెంబర్ పట్నాల రమేష్,కూటమి నాయకులు తిమ్మాపాత్రుని గోవిందరావు, నీరుకొండ సంతోష్ , జనపరెడ్డి నాగమణి , తట్టా శ్రీనివాసరావు మార్లపల్లి సుజాత, శనివాడ నూకు నాయుడు ,వెల్లం శెట్టి శశి రావు, శనివాడ నాగేష్ ,బలిరెడ్డి పూర్ణ, అప్పికొండ శ్రీనివాసరావు అంగన్వాడీ కార్యకర్తలు మద్దాలి రేవతి ,కోలా కుమారి తదితరులు పాల్గొన్నారు

## నీలకంఠరాజుపురం అంగన్వాడీల్లో పోషణ మాసోత్సవాలు భాగంగా ఫుడ్ ఎగ్జిబిషన్

వేపాడ **(అఖండ భూమి)**



ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా వేపాడ మండలం నీలకంఠరాజపురం క్లస్టర పరిధిలోగల మాసఉత్సవాల్లో భాగంగా పౌష్టికాహారం పై ఫుడ్ ఎగ్జిబిషన్ పెట్టాము అలాగే గర్భిణీలు బాలింతలు ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలు పిల్లల ఈ కార్యక్రమానికి హాజరైనారు

తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను తినాలని ఆకుకూరలు తీసుకోవాలని తినాలని చెప్పడం జరిగిందిబాలామృతంతో బిస్కెట్లు,కేకులు,సోడి పిండితో జున్ను,అట్లు,పకోడీ,ఆకుకూరతో చపాతీలు,మొలకెత్తిన పెసలు, చిరుధాన్యాలు తెలగపిండి వడియాలు ఇవన్నీ ప్రదర్శన చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సూపర్వైజర్ భాగ్యవతి,అంగన్వాడీ కార్యకర్తలు ఎం.నాగమణి,జె.రమాబాయి,బి.సూర్యకుమారి,కే.సత్యవతి,డి.వి.రమణమ్మ,ఎస్.పి సీతారత్నం,ఆశాజ్యోతి, ఆయాలు,బాలింతలుపాల్గొన్నారు.

## కొట్టుకుపోయిన పాడి, రత్నంపేట గ్రామాల మధ్య వంతెన
## ప్రజా ప్రతినిధులు వాగ్దానాలకే పరిమితమం

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**





అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం పాడి రత్నంపేట గ్రామాల మధ్య ఉన్న వంతెన కురుస్తున్న వర్షాలకు పూర్తిగా కొట్టుకుపోవడంతో వివిధ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రమైన కొయ్యూరు వెళ్లేందుకు కంటారం, బాలారం, ఆడాకుల, ఆర్ కొత్తూరు, పాడి పంచాయతీల పరిధిలోగల గ్రామాల ప్రజలు ఇదే రహదారిపై ప్రయాణాలు సాగిస్తుంటారు. అలాగే మధ్యాహ్న ప్రాంతమైన కృష్ణ దేవి పేట గ్రామంలో నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు, వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లేందుకు ఈ రహదారి ఎంతగానో ఉపయోగపడేదని కానీ పూర్తిగా కొట్టుకుపోవడంతో అనేక ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా వ్యవసాయ రైతాంగం కూడా తీవ్ర అవస్థలు పడవలసిన దైనీయ పరిస్థితులు వారికి ఉత్పన్నం అవుతున్నాయి. ఎన్నికల ముందు, గెలిచిన తర్వాత రాజకీయ నాయకులు అనేకసార్లు నూతన బ్రిడ్జికి నిధులు మంజూరు చేసి నిర్మిస్తామని ప్రకటనలు చేశారు తప్పా కార్యరూపం దాల్చలేదన్నారు గత ప్రభుత్వంలో అప్పటి పాడేరు ఎమ్మెల్యే కొట్టగొల్లి భాగ్యలక్ష్మి అనేక వాగ్దానాలు చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా పాడి రత్నంపేట గ్రామాల మధ్య ఉన్న వంతెన నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల ఎదుర్కొంటున్నఅవస్థలు తీర్చాలని పలువురు కోరుతున్నారు

## గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి వినతి పత్రం



## మాజీ జిసిసి చైర్మన్ ఎం వివి ప్రసాద్ సర్పంచ్ పీటా సింహాచలం

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**
రాజేంద్రపాలెం నుండి శనివారపు పాడు పంట పొలాలకు వెళ్లే రహదారిలో ఉన్న కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలంటే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ రాజేంద్రపాలెం రాజేంద్రపాలెం సర్పంచ్ పీటా సింహాచలం వినతి పత్రం అందించారు. పాడేరు నియోజకవర్గం లో పర్యటిస్తున్న మంత్రి గుమ్మడి సంధ్య రాణి బుధవారం కలిశారు ఈ సందర్భంగా వ్యవసాయ రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడే ఈ కాలుపై వంతెన నిర్మించాలంటూ వినత పత్రం అందివ్వడం జరిగిందని వారు తెలిపారు దీనిపై స్పందించిన మంత్రి ఉమ్మడి సంధ్యారాణి త్వరలోనే వంతిని నిర్మాణం చేయడానికి కృషి చేస్తానని తెలియజేసారని ప్రసాదు పీటా సింహాచలం తెలియజేశారు

# " ఆత్మహత్యా ప్రయత్నాలు నివారిద్దాం..



ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
మండలంలో సైతరాపేట గ్రామంలోనిర్వహించిన అవగాహన ర్యాలీ. అనకాపల్లి జిల్లా యస్. రాయవరం మండలం సర్వసిద్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో సైతారాపేటగ్రామంలో "వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే" సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.ఎస్. వి. కె.బాలాజీ ఆదేశాలు మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కు ఆత్మ హత్యలు చట్టరీత్య నేరమని అలా మానసిక ఒత్తిడి ఎక్కువగా కల్గించే విషయాలు నుండి దృష్టి వేరే విషయాలపై కేంద్రీకరించడం వలన అనగా యోగ ,మెడిటేషన్ ద్వారా మానసిక ఒత్తిడి కి దూరంగా ఉండవచ్చునని ఇలాంటి చెడు ఆలోచనలు వస్తున్న వారు మానసిక వైద్య నిపుణులు ను సంప్రదించి వారి సలహాలు, సూచనలు పాటిస్తే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వాసంతి అవగాహన కల్పించారు.అలాగే ఈ సందర్భంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు డాక్టర్ పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ క్రింది. విషయాలు పై అవగాహన వుండాలని ముఖ్యంగా 2022లో మనదేశంలో లక్షాడెబ్భైవేలమంది ఆత్మహత్యకి పాల్పడ్డారని జాతీయ నేర చిట్టాల సంస్థ చెప్తోంది. ఇంకా నమోదుకాని ఆత్మహత్యలు ఇంకెన్నో. 2018తో పోలిస్తే ఈ సంఖ్య 27% ఎక్కువ. అంటే మనదేశంలో ఆత్మహత్యలు పెరుగుతున్నాయి కానీ తగ్గట్లేదు. పైగా ఇలా చనిపోయినవాళ్లలో ఎక్కువమంది యువతే. ఆత్మహత్యకి సంబంధించి అందరూ తెలుసుకోవాల్సినవి కొన్ని ముఖ్యంగా

ఆత్మహత్య చేసుకునేవారు, పాల్పడేవారు పిరికివారు బలహీనులు కాదు. ఆత్మహత్యకి కారణాలుంటాయి- మెదడులో మార్పులు, మానసిక ఒత్తిడులు, ఆసరా లేకపోవటం మొదలైనవి. గుండెపోటుతో చనిపోయినవాళ్ళని మనం పిరికివాళ్ళు అని అనం. ఏ ఒక్క కారణం వలన మాత్రమే ఆత్మహత్యకి పాల్పడరు. వార్తల్లో రాసినట్లు తీవ్రమైన కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య లాంటివి నిజాలు కావు. చాలా విషయాలు ఎప్పట్నుంచో పేరుకుని ఒక విషయంలో అన్నీ కలిసి ఆత్మహత్యకి పురిగొల్పుతాయి.

ఆత్మహత్య చేసుకోవాలి అనే ఆలోచన స్థిరం కాదు. ఆత్మహత్య చేసుకోవాలి అనుకునేవాళ్లు చనిపోవాలి అనే బలమైన నిర్ణయంతో కాకుండా ఏం చేయాలో తెలీని అయోమయంలో ఎక్కువ ఉంటారు. వీరికి ఆ క్షణంలో తార్కికంగా ఆలోచించే శక్తి, ఓపిక ఉండవు. వారికిఅప్పుడు ఆసరాగా నిలవటం ద్వారా ఆ ఆలోచనలనుంచి బయటపడవేయవచ్చు.

ఒక బలమైన ఆత్మహత్యా ప్రయత్నం చేసి బతికినవాళ్లు తర్వాత సాధారణ జీవితం గడుపుతారు. అంటే ఒకసారి ఆత్మహత్యకి ప్రయత్నించినవాళ్లు కచ్చితంగా మళ్లీ ప్రయత్నించి చనిపోతారు అన్నది నిజం కాదు. వారిలో 85-95 శాతం మంది సాధారణ జీవితం గడుపుతారు.

నేను ఆత్మహత్య చేసుకోవాలి అనుకుంటున్నాను, నాకు చనిపోవాలని ఉంది." వంటి ఆలోచనలు చెప్పేవాళ్ళ మాటలని తప్పనిసరిగా పట్టించుకోవాలి. ఆ మాటల నిగూడార్థం "నాకు నహాయం కావాలి."అని. వాళ్లకి సాంత్వన చేకూర్చాలి కానీ గేలి చేయరాదు. లేదా వీళ్లు నటిస్తున్నారు అని అవమానపరచకూడదు.

మనతో ఆత్మహత్య ఆలోచనలు పంచుకునేవాళ్లు వచ్చే రెండు మూడు వారాల్లోపు ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉంది. మీరెంతో దగ్గరైతే గానీ మీతో ఆ ఆలోచనలు పంచుకోరు. ఒకవేళ మీతో పంచుకుంటే మీరు అన్ని పనులూ పక్కనపెట్టి వాళ్లకి దన్నుగా నిలబడాల్సిన సమయం అది. అలాగే సత్వర వైద్యానికి తీసుకువెళ్లాల్సిన సమయం అది.

ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం మనకొక హఠాత్పరిణామం అనిపిస్తుంది కానీ మనం జాగ్రత్తగా గమనిస్తే ఆత్మహత్యా సంకేతాలు ఎప్పట్నుంచో ఉంటాయి.%ు% అది మనం గమనించి ఉండము అంతే. కాబట్టి ఆత్మహత్య ఆలోచనలు, సంకేతాల గురించి అనుమానం వచ్చినా కూడా సదరు వ్యక్తిని మనం అడగటంలో తప్పులేదు. అడిగి సహాయాన్ని ఇవ్వవచ్చు.

ఆత్మహత్యకి సంబంధించి చనిపోవటానికి దారితీసే పరిస్థితులకి దూరంగా పెట్టడం ద్వారా ఆత్మహత్య సంఖ్యల్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఉదా, క్రిమిసంహారక మందుల్ని నిలువరించటం, చీటీ లేకుండా మందులు ఇవ్వకపోవటం, పెట్రోలు విడిగా సీసాల్లో నింపకపోవటం, రైలు పట్టాల దగ్గర భద్రత, వంతెనలపై ఎత్తుగా కంచెలు పెట్టడం. మీరేమి చేయలేరని అనుకోవద్దు. ఆత్మహత్య చేసుకోవాలి అనుకునేవాళ్ళని మనమెలా ఆపగలం అనుకోవద్దు. సాధారణంగా ఆ ఆలోచన ఉన్నవాళ్ళకి కాపలాగా కొంతసేపు ఉన్నా కూడా అదే చావుకి బ్రతుకుకి మధ్య గోడగా నిలబడుతుంది. మీకేమీ కౌన్సిలింగ్ నైపుణ్యాలు ఉండాల్సిన అవసరం లేదు. ఒక మనిషిగా తోడు ఉండాలన్న ఆలోచన ఆత్మహత్యని ఆపుతుంది. ఆత్మహత్య గురించి అడగటం, వారి మనసులోని బాధని తెలుసుకోవటం ఆత్మహత్యకి పురిగొల్పదు, పైగా వారి మనసులోని బాధని తగ్గించటానికి ఉపకరిస్తుంది.

# సీజన్ వ్యాధిల పట్ల అప్రమత్తంగా ఉండాలి.....

ఎస్ రాయవరం **(అఖండ భూమి)**
మండలంలోపెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారులు డాక్టర్ రాజేశ్వరి.డాక్టర్ రామ్ నాయక్ ఆదేశాల మేరకు వర్షాలు ఎక్కువగా పడటం వల్ల లో లైన్ ఏరియాస్ లో ప్రజలందరికీ డయేరియా రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు చర్యగా వేడి నీళ్లు బాగా వేడి చేసి చల్లార్చిన తర్వాత





త్రాగాలని సూచించారు, అలాగే ఈ లో లైన్ ఏరియాస్ లో ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎక్కడైనా చాపలు అమ్మితే ఆ చేపలు మంచి వ కదా, కుళ్ళి చాపల, అన్నది ఒకసారి ఆరోగ్య సిబ్బంది పరిశీలించవలసిందిగా కోరేరు, అది మన ఆరోగ్య సిబ్బంది బాధ్యత, అందరి మీద ఉన్నది అనీ, అందువలన వైద్యధికారుల ఆదేశాల మేరకు హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ అమీర్ షాజిద్ ఆధ్వర్యంలో ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రోజు ధర్మవరం గ్రామంలో చేపలు అమ్ముతున్న చేపల ఆవిడ దగ్గరకి వెళ్లి చాపలు చెక్ చేయడం జరిగింది, అలాగే అక్కడ ఉండగానే ప్రజలకు కూడా చేపల గురించి హెల్త్ ఎవర్నెస్ కల్పిస్తూ ప్రతి ఒక్కరు కూడా చేపలు కొనుక్కునేటప్పుడు శుభ్రమైన చేపలు చూసి కొనుక్కోవాలి, అలాగే కుళ్లిపోయిన (పాడైపోయిన) చేపలు తీసుకోరాదు, ఆ కుళ్ళిన చేపలు వండుకోవడం వల్ల బ్యాక్టీరియా చేరిపోతుంది, దానివల్ల సివిలర్ డయేరియా రావడానికి అవకాశం ఉంటుంది, దానివల్ల గ్రామంలో ఒకరికి డయేరియా గానీ వస్తే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల చుట్టుపక్కల ఉన్నటువంటి ఇళ్లలో ఉన్న ప్రజలకు కూడా డయేరియా ఎటాక్ అయ్యి జన నష్టం జరగడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల ముందు జాగ్రత్త చర్యగా చేపలు ఆవిడకి కూడా శుభ్రమైన ఫ్రెష్ చేపలు అమ్మాలని హెచ్చరించడం జరిగింది. అలాగే ధర్మవరం గ్రామంలో సచివాలయం సిపరులతో బ్లీచింగ్ జల్లించి, ఇన్ఫెక్షన్స్ రాకుండా ముందస్తు జాగ్రత్తగలు తీసుకోవడం జరుగుతుంది, అలాగే రక్షిత మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ కూడా సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ తో చెప్పి చేయించడం జరుగుతుంది. అలాగే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అపరశుభ్రమైన (బురదతో) వాతావరణం ఉండటం వలన అక్కడ కూడా బ్లీచింగ్ జల్లించి ఇన్ఫెక్షన్ రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ మిప్రమీల కుమారి, హెల్త్ సెక్రటరీ దాలియమ్మ, ఆశ కార్యకర్తలు రాజ్యలక్ష్మి ,పార్వతి, పంచాయతీ సెక్రెటరీ-వెంకట శ్రీనివాస్ , ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగమణి, గ్రామ పౌరులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు


# స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించండి . సిఐటియు డిమాండ్.




అచ్యుతాపురం**(అఖండ భూమి)**
స్టీల్ ప్లాంట్ ను సెయిల్లో విలీనం చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా అచ్చుతాపురం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం చిత్త శుద్ధితో ప్రభుత్వ రంగ సంస్థ అయిన స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చర్యలను విరమించుకోవాలని , కూటమి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను కాపాడడానికి కృషి చేయాలని , విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని , విశాఖ ఉక్కు తెలుగువారి హక్కు అని స్టీల్ ప్లాంట్ సాధనకు 52 మంది ప్రాణం త్యాగం చేసి సాధించిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని కోట్ల విలువచేసే స్టీల్ ప్లాంట్ స్థలాలు, పరిశ్రమను ప్రైవేటు వారికి కట్టబెట్టడానికి జరిగే కుట్రలను ప్రజానీకం ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అచ్చుతాపురం కన్వీనర్ కే .సోమనాయుడు, దూళి. వెంకయ్య నాయుడు. కాకి .సూరిబాబు, వడిసెల. రాము, పింకీ .శ్రీను, వై. అప్పలరాజు, కే. మహేష్, లోవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే ప్రభుత్వం లక్ష్యం

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎరిక్షన్ బాబు చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే మొదటి సంతకం మెగా డిఎస్సీ మీద చేశారన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గానికి కూడా బహుళ జాతి కంపెనీలను రప్పించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉద్యోగాలు కల్పించేందుకు యువతకు అండగా నిలుస్తాని చెప్పారు. ఈ జాగ్మేళాలో హెట్రో కంపెనీ, ఇన్నోవ్ సోర్స్ కంపెనీ, పేటిఎం కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఉద్యోగాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్న 325 మంది నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో 83 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, ధూపాడు సర్పంచ్ ఎనిబెరా అనూష రమేష్, నాయకులు మంత్రు నాయక్, షేక్ మాబు, షేక్ మస్తాన్ వలి, కామేపల్లి వెంకటేశ్వర్లు, వేగినాటి శ్రీను, కాకర్ల కోటయ్య, కంచర్ల సత్యనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.





# స్నేహిశీలా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు వితరణ...




తూర్పుగోదావరి జిల్లా : **(అఖండ భూమి)**
తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం ప్రాంతంలో గత వారంలో ఏర్పడిన వరదల కారణంగా నిరాశ్రయులైనటువంటి వారికి సహాయం చేయడానికి నిత్యవసర సరుకులు అనగా బియ్యము,కిరాణా, వంట పాత్రలు, దుప్పట్లు తీసుకొని స్నేహశీల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి రంజిత్ ఓఫీర్ గారి ప్రోత్సాహంతో మీ అందరి ఆర్థిక సహకారంతో ఖమ్మం వెళ్తున్నాము మా కొరకు ప్రార్థన చేయండి ఈ కార్యక్రమంలో తాళ్లరేవు, కాకినాడ, మరియు రాజమహేంద్రవరం, అగాపే సంపూర్ణ సువార్త సంఘం వారు మరియు స్నేహశీల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,
- ఏసుదాసు లక్కోజు స్నేహశీలా చారిటబుల్ ట్రస్ట్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్

# బాల బాలికలు ఆన్లైన్ గేమ్స్, ఫేస్బుక్ ట్విట్టర్ యాప్స్ వీటి ద్వారా మోసపోవద్దు

యర్రగొండపాలెం**(అఖండ భూమి)**
పుల్లల చెరువు మండలం నాయుడుపాలెం పంచాయతీలోని నాయుడుపాలెం గ్రామంలో , అలాగే చపలమడుగు పంచాయతీలోని సి - కొత్తపల్లె గ్రామంలో బుధవారం సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు మరియు బాల బాలికలు ఆన్లైన్ లో జరిగే మోసాల గురించి వాటిలో ముఖ్యమైనవి ఫోన్ పే , గూగుల్ పే ఆధార్ కార్డు ఓటిపి ద్వారా మరియు బాల బాలికలు ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బులు పోగొట్టుకొని మోసపోవడం అలాగే ఫేస్బుక్ , ట్విట్టర్ వంటి ఆన్లైన్ యాపుల ద్వారా ఎక్కువగా మోసపోవడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు అలాగే యూత్ మరియు బాల పంచాయతీ మెంబర్స్ ఆన్లైన్ పరంగా తగు జాగ్రత్తలు తీసుకొని మీరు ఎలాంటి మోసాలకి పాల్పడకూడదని కొరడం జరిగింది ఈ సమావేశంలో గ్రామ పెద్దలు , సార్డ్స సంస్థ సబ్యూలు, పీఎం మహా లక్ష్మి మేడం, యమ్ %డ%ఇ శిసి మరియు సి ఎఫ్ ఎస్ కే ధర్మ నాయక్ పాల్గొన్నారు.




# ఇద్దరు ఉద్యోగులు 30 వేలు విరాళాల సేకరణ

యర్రగొండపాలెం **(అఖండ భూమి)**
విజయవాడ వరదబాధితుల కొసం ఇద్దరు ఉద్యోగులు కలిసి యర్రగొండపాలెం పట్టణంలో విరాళాలు సేకరించారు.పుల్లలచెవు మండలం విధ్యాశాఖలో సి ఆర్ పి గా పనిచేస్తున్నా దారా నాగేంద్రా,కురిచేడు మండలం బయ్యారం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్నా వెంకట్రావులు ఇద్దరు కలిసి పట్టణంలో 30 వేల రుపాల విరాళాలను సేకరించారు.ఈ విరాళాలను ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు సూరెవెంకటస్వామి,తెలుగుదేశంపార్టి నాయకులు తోటా మహేష్ నాయుడు,మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షులు సయ్యద్ షాబీర్ హుసేన్ ,సత్యానారయణల సమక్షంలో లెక్కించారు,ఈ విరాళాల మొత్తాన్ని సియం సహాయ నిధికి అందించనున్నట్లు దారానాగేంద్రా,వెంకట్రావులు తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన , పట్టుపరిశ్రమ శాఖ కు ప్రోత్సాహం.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తోంది. జిల్లాలో ఆయిల్ పామ్, పండ్లు, పూలు, కూరగాయల సాగుపెంచాలని భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 2000 ఎకరాల్లో ఆయిల్ పామ్, 102 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేయాలని లక్ష్యంగా నిర్దేశించింది. సబ్సిడీ పై మొక్కలు అందించనున్నారు. ఆసక్తి గల రైతులు ధరఖాస్తు చేసుకోవాలని ఉద్యాన అధికారులు కోరుతున్నారు.



ఆయిల్ పామ్ :

ఆయిల్ పామ్ సాగులో బాగంగా ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ కు సంబందించి యస్సీ, యస్టీ, రైతులకు 100 శాతం రాయితీ, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం రాయితీ , పెద్ద రైతులకు 80 శాతం రాయితీ పై బిందు సేద్యం పరికరాలు సరఫరా చేస్తోంది. ఈ సంవత్సరం జిల్లాకు 2000 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించారు. ఆయిల్ పామ్ మొక్కలు పెంచి రైతులకు సరఫరా చేసే భాద్యతను ఓ ప్రైవేట్ కంపెనీకి అప్పగించారు. ప్రభుత్వ ఒప్పందం ప్రకారము సంబదిత కంపెనీ నిర్దేశించిన ధరకు పంటలను కొనుగోలు చేస్తుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 207 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు.

ఏకరాకు 50 మొక్కలు :

ఆయిల్ పామ్ తోటల సాగును ప్రోత్సహించడానికి ఏకరాకు 9 మీటర్ల దూరంలో చతురస్రాకార పద్దతిలో 50 మొక్కలు నాటాల్సి ఉంటుంది. వీటికి రైతులు ఒక మొక్కకు రూ.20/- చెల్లిస్తే కంపెనీ నుంచి సరఫరా చేస్తారు. దీనికి సంబంచిన సబ్సిడీ మొత్తము మొక్కకు రూ.193/- ప్రభుత్వము కంపెనీకి చెల్లిస్తుంది. అదేవిదంగా మొదటి నాలుగేళ్లలో తోటల యజమాన్యం కోసం, అంతర పంటల సాగుకు ఏకరకు రూ.4200/- చొప్పున నాలుగేళ్ల వరకు నిధులు ఇవ్వనుంది.

దిగుబడి :

ఆయిల్ పామ్ సాగు చేస్తే నాలుగేళ్ల తర్వాత నుంచి పంట చేతికి రానుంది. 7 ఏళ్ల నుంచి 8 ఏళ్ల ఆయిల్ పామ్ ఎకరా తోట నుంచి 8 నుంచి 10 టన్నుల దిగుబడితో ఏడాదికి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు నికరాదాయం పొందవచ్చని ఉద్యాన అధికారులు పేర్కొంటున్నారు. సూక్ష్మ సేద్యం (బిందు / తుంపర) (%ు+వీఖా%) పథకము : ఈ పథకంలో భాగంగా ఈ ఏడాది ఉద్యాన పంటలైనా పండ్లు, కూరగాయలు, సుగండ ద్రవ్యాలు, పూల సాగుకు అవకాశము కల్పించింది. మొదటి విడతలో భాగంగా 1156 హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్, 80 హెక్టార్లకు స్ప్రింక్లర్ల కోసం రైతులు మీసేవ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.

సమీకృత ఉద్యాన అభివృద్ధి (%వీ×ణ౨%) పథకం : ఈ పథకంలో భాగంగా ఈ ఏడాదికి భౌతిక లక్ష్యం 102 ఎకరాలలో పండ్ల తోటలు సాగు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా మామిడి, బత్తాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి, సీతాఫలం తోటలలో సాగుకు 40 నుంచి 50 శాతం రాయితీపై మొక్కలు అందజేయనున్నారు. పూల సాగుకు ఏకరకు రూ.6400 సబ్సిడీ లభించనుంది.

సంప్రదించవల్సిన ఉద్యాన అధికారుల ఫోన్ నంబర్లు :

కామారెడ్డి డివిజన్ : జి. రామాకృష్ణ %– 8977714026
%యెల్లారెడ్డి డివిజన్ : యస్. హర్షవర్దన్ రెడ్డి %– 8977714022
%బాన్స్ వాడ డివిజన్ : బి. సంతోషి రాణి %– 8977714030
%జుక్కల్ డివిజన్ : పి. సుమన్ %– 8977714029

# కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి సమిష్టిగా కృషి చేస్తా

## -డీ.సీ.సీ. అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి

రాజమహేంద్రవరం, **(అఖండ భూమి)**

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ కి తూర్పుగోదావరి జిల్లాలో పూర్వ వైభవం వచ్చేందుకు సమిష్టి ప్రణాళికతో కృషి చేస్తానని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి వెల్లడించారు.

తాజాగా తొలిసారిగా ఆయన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం స్థానిక పేపర్ మిల్లు ఎదురుగా ఉన్న శ్రీ కృష్ణ సాయి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేసేందుకు వీలుగా తూర్పుగోదావరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు.

పీ.సీ.సీ. అధ్యక్షురాలు షర్మిల రెడ్డి నేతృత్వంలో అందరూ సమన్వయంతో పని చేస్తామని తెలిపారు.

ఈ మేరకు విశ్వేశ్వర రెడ్డి తో మూడో సారి రాజమండ్రి నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన బాలే పల్లి మురలీధర్ కూడా సమావేశంలో పాల్గొన్నారు.

నూతనంగా నియమితులైన పీ.సీ.సీ. రాష్ట్ర జనరల్ సెక్రటరీ అరిగెల అరుణ కుమారి, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, తదితరులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు .

కాంగ్రెస్ పార్టీ అన్ని మతాల, అన్ని వర్గాల పార్టీగా పొందిన ఖ్యాతిని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ మేరకు వచ్చే నెల ఐదున మున్సిపల్ కాలనీ లో బృహత్తర రీతిలో విశాలమైన తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని నెలకొల్పుతున్నట్లు వెల్లడించారు.

విలేకరుల సమావేశంలో నగర్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు బాలే పల్లి మురలీధర్,



డిసిసి మాజీ అధ్యక్షురాలు అరిగల అరుణ్ కుమారి, కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగారావు, అబ్దుల్లా షరీఫ్, దేవత సుధాకర్, కిషోర్ జైన్, డాక్టర్ వడయార్, మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ మోతా శారద, డాక్టర్ శ్రీనివాస్, బత్తిన చంద్ర రావు, లీలావతి, పట్నాల శ్రీనివాస్,

బిల్డర్ చిన్న, బీవీ భాస్కర్, ఎండి షహన్నా, చిన్నం మురలీకృష్ణ, జిపిఎన్ బాబ్జి, రామకృష్ణ దోసపాటి సత్య ప్రసాద్, బర్రే సుబ్రహ్మణ్యం, జి రామ రాయుడు, నల్ల వీర్రాజు, తడాల కొండబాబు, పి సత్యనారాయణరాజు, బత్తిన చందర్రావు, ముప్పిడి శ్రీనివాసు, వి రామారావు, దేవాని చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కార్యకర్త పోస్టుకు తెదేపా నాయకులు మోకాలు అడ్డు సంగుపాలెం గ్రామంలో అంగన్వాడి ఆయాలకు అన్యాయం




బాపట్ల క్రైమ్ బ్యూరో
**(అఖండ భూమి)**

బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని సంగుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కర్పూపాయలెంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు గత ఏడాది నుండి ఖాళీగా ఉండటంతో గర్భిణీలు బాలింతలు అంగన్వాడి చిన్నారులు కార్యకర్తలేఖ పడరాని పాట్లు పడుతున్నారు

గతంలో ఇక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్త వెంకాయమ్మ సూపర్వైజర్ గా ప్రమోషన్ రావడంతో ఆమె బదిలీపై వెళ్లారు అప్పటినుండి ఇప్పటి వరకు అంగన్వాడీ కార్యకర్త పోస్టు భర్తీ చేయలేదు

రాష్ట్ర ప్రభుత్వం జీవో ప్రకారం అంగన్వాడీ కార్యకర్త పోస్ట్ ఖాళీ అయితే ఆ ఖాళీలో ఆయాను కార్యకర్తగా నియమించాలని ప్రభుత్వ జీవో జారీ చేసింది చేసింది దీనిపై ఐసిడిఎస్ ప్రాజెక్టు వాళ్లు కార్యకర్త పోస్ట్ నియమగానికి దరఖాస్తులు కోరగా పంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న ముగ్గురు ఆయాలు దరఖాస్తు చేసుకున్నారు కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రెండు వర్గాల్లో నాయకులు పోటీ రాగా నియమకన్ని చివరికి అడ్డుకున్నారు సాధారణ ఎన్నికల అనంతరం తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు ప్రస్తుతం స్థానిక ఆయాగా పనిచేస్తున్న రిబ్కా అనే ఆమెను నియమిస్తూజి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారు ఉత్తర్వులు జారీ చేశారు

కానీ స్థానిక ప్రజాప్రతినిధి బంధువులు అయిన ఓ ప్రభుత్వ ఉద్యోగి ఈ నియమకాన్ని అడ్డుకుంటు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు బాపట్ల ఎమ్మెల్యే దగ్గర మా మాట సాగుతుందని ఎమ్మెల్యే మాకు వస్తాదు పలుకుతాడని సంగుపాయలెం గ్రామంలో జోరుగా ప్రచారం చేస్తూ కార్యకర్త నియమకాన్ని స్థానిక ప్రజా ప్రతినిధి బంధువులు ఓ ప్రభుత్వ ఉద్యోగి అడ్డుకుంటున్నారు దీనిపై సొంగు పాలెంలో ఎప్పటినుండో ఉన్న తెదేపా నాయకులు తమకి ఏమి పట్టినట్లుగా వ్యవహరిస్తూ నోరు తెరవకపోవడం సోచనీయంగా చెప్పవచ్చు ఒక ఆడపడుచును జీవో ప్రకారం నియామకాన్ని జరగకుండా అడ్డుకోవడం ఎంత వరకు సమంజస నీయమని పలువురు మండిపడుతున్నారు దీనిపై పిట్టల వాని పాలెం మండలంలో చర్చించుకుంటున్నారు ఈ విషయంపై యూనియన్ నాయకులు ఒక ఉద్యోగినీ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని

దీనిపై కలెక్టర్ ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది .

# క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు

సూర్యాపేట **(అఖండ భూమి)**




ప్రపంచ ఆత్మహత్య నివారణ దినం సందర్భంగా సూర్యాపేట లో గల పాలిటెక్నిక్ కళాశాల యందు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మహత్య – నివారణ పై అవగాహన సదస్సును మంగళ వారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిత్వ వికాస నిపుణులుషేక్. అలీముద్దిన్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోరాదని జీవితంలో పోరాడి సాధించాలని సూచిస్తూ ఆత్మహత్యలు లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. "ఆత్మహత్యలు వద్దు – ఆత్మవిశ్వాసమే ముద్దు". అని తెలిపినారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణకు ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేస్తున్న కృషి గొప్పదని ,ఆల్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ యువతకు ఆదర్శ ప్రాయమని తెలిపినారు.ఇట్టి కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించినారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, ఫౌండేషన్ సభ్యులు ఇక్బాల్,భాస్కర్ , జావిద్ ,ప్రసాద్ కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు మరమ్మత్తులు పూర్తి చేయాలి.-జిల్లా కలెక్టర్ ఆశిష్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

జిల్లాలోని మైనార్టీ, సోషల్ వెల్ఫేర్, జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలో మైనర్, మేజర్ మరమ్మత్తులుంటే గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రెసిడెన్షియల్, మైనారిటీ, జ్యోతిబాపూలే వసతి గృహాల ప్రిన్సిపాల్ లతో, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. జిల్లా వసతి గృహాల సంక్షేమ అధికారులు క్షేత్రస్థాయిలో వసతి గృహాలను సందర్శించి కావలసిన మరమత్తులను గుర్తించాలన్నారు. స్లాబ్ రిపేర్, పైప్ లైన్ లీకేజీ, మరుగుదొడ్ల మరమ్మత్తులు వంటి వాటిని గుర్తించి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాలని సూచించారు. వసతి గృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,. పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. ప్రతి వసతి గృహంలో వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. వైరల్ జ్వరాలు ఉంటే రక్త పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య విషయాలను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి ఈ వో రాజు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారిని రజిత, ఇంచార్జ్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, వివిధ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ లు, ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించాలి...

## ఆనాటి పాలకులు ఏ విధంగా హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత...

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.....

సూర్యాపేట, **(అఖండ భూమి)**

చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిని కొనసాగించుటకు అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు ఆనాటి పాలకులు ఏ విధంగా ప్రజలను హింసించారో తన పోరాటం ద్వారా ప్రపంచానికి తెలిపిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కలక్టర్ తేలిపారు.



ప్రత్యేకంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి గొప్ప చరిత్ర ఉందని.

తెలంగాణ కోసం గొప్ప పోరాటాలు చేసిన వారిలో చాకలి ఐలమ్మ ఒకరని కలెక్టర్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఉద్యమించాలి.

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట**(అఖండ భూమి)**



తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారంసూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకిరిరద్దు చేయాలని, భూస్వామ్య విధానం రద్దు కావాలని, పేద ప్రజల హక్కులు రక్షించాలని చాకలి ఐలమ్మ పోరాటం చేశారని గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని రక్షించుకునేందుకు దొరలకు వ్యతిరేకంగా పెద్ద పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ నిర్వహించిన పాత్ర మరువలేనిది అన్నారు. ఆమె ఆశయ సాధన కోసంనేటితరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, వీరబోయిన రవి, నాయకులుకోడి ఎల్లయ్య,రమేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెప్పిన..కంచె ఏర్పాటు చేయని అధికారుల..?






**-ప్రజా ప్రతినిధి మాట.. అధికారులు వినరా..?**

**-రెండు కోట్ల ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడతారా..?**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**(అఖండ భూమి)**

ఆర్మూర్ మున్సిపల్ పరిధి కోటార్మూర్ గంగ టవర్స్ వెనుక గల సర్వే నంబర్ 31 లో (9 గుంటలు) సుమారు రెండు కోట్ల విలువగల ప్రభుత్వ స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ లో కలుపుకోవడానికి యత్నించగా కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందించి రెవెన్యూ. మున్సిపల్ అధికారులతో సర్వే చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించడంతో తాసిల్దార్ గజానన్ మే 28న. సంయుక్త సర్వే చేసి పంచనామ చేసి స్వాధీనం చేసుకున్నామని మీడియా ముఖంగా తెలిపారు. త్వరలో కంచెను వేయించి ప్రభుత్వ భూమి అని బోర్డును ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి మూడున్నర నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కంచెను గాని బోర్డును గాని ఏర్పాటు చేయకపోవడం పై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్వయానా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని కంచె. బోర్డును ఏర్పాటు చేయాలని తాసిల్దార్ గజానన్ కు చెప్పిన పట్టించుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొన్ని కోట్ల భూములు అన్యకాంతమవుతున్నాయి. ఈ తొమ్మిది గుంటల భూమికి కంచె. బోర్డు ఏర్పాటు చేయడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో వేచి చూడాలి.

# సువిశాల భవనం..సేవలు శూన్యం

## -తుప్పు పట్టిన ఎక్స్ రే. స్కానింగ్ పరికరాలు



**-గతంలో ప్రసవాలు నెలకు 200. రాష్ట్రస్థాయిలో గుర్తింపు**

**-పేరుకే వైద్య విధాన పరిషత్**

**-ఆర్మూర్ ఏరియా హాస్పిటల్ పై అఖండ భూమి స్పెషల్ ఫోకస్**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

గతంలో రోగులకు ఆర్మూర్ ప్రభుత్వాసుపత్రి పై నమ్మకం ఉండేది కాదు. ప్రసవాల కోసం ఇక్కడికి వచ్చేవారు తక్కువ. అధికారుల అంకితభావం వైద్యుల చిత్తశుద్ధి. జిల్లా ఉప అధికారి డాక్టర్ రమేష్. సుపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు ల పట్టుదల డాక్టర్లు. సిబ్బంది సహకారంతో నెలకు రెండు వందలకు పైగా ప్రసవాలు చేసేవారు. నిజామాబాద్ జనరల్ ఆసుపత్రి తర్వాత ఆర్మూర్ లోనే ఎక్కువ ప్రసవాలు జరుగుతుండేవి.

గత ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కృషివల్లే ప్రాంతీయ ఆసుపత్రిగా అప్ గ్రేడ్..

ప్రైవేట్ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవానికి 20వేల రూపాయలు. శస్త్ర చికిత్స చేస్తే 50, వేల వరకు తీసుకోవడం వల్ల. పేద మధ్యతరగతి ప్రజలపై భారం పడుతుందని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి వంద పడకల ఆసుపత్రిని నిర్మాణం చేసి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా చేయగలిగారు.

-డాక్టర్లు ఉన్న పరికరాలు లేవు..

గర్భిణులకు అత్యంత అవసరమయ్యే స్కానింగ్ పరికరం చెడిపోయి నిధులు లేక మూలాన పడ్డ పట్టించుకునే నాధుడు లేక. గర్భిణులకు స్కానింగ్ కోసం ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లకు పంపిస్తుండడంతో రోగులు ఏరియా హాస్పిటల్ కి రావడం తగ్గించడంతో ప్రసవాలు వందకు తగ్గాయి. పిల్లల డాక్టరు ఉన్న ఇంక్యుబేటర్లు లేకపోవడంతో ప్రైవేట్ కి తీసుకెళ్తున్నారు. ఆర్థోపెడిక్. దంత వైద్య డాక్టర్లు ఉన్న పరికరాలు లేక ప్రైవేట్ ఆసుపత్రులకు పంపించవలసిన దుస్థితి. పేరుకే ఏరియా హాస్పిటల్ గా కొనసాగుతుంది.

-హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్..

క్యాడర్ స్ట్రెంత్ ఉంటే

రెగ్యులర్ డాక్టర్ల తో పాటు. 25 నుంచి 40 మంది ఇతర వైద్య నిపుణులు. 31 మంది స్టాఫ్ నర్సులు. 17 మంది పారామెడికల్ ఉద్యోగులు. ఏడుగురు మినిస్ట్రీయల్ సిబ్బంది. 14 మంది సహాయ సిబ్బందిని నియమిస్తారు. డిజిటల్ ఎక్స్ రే. స్కానింగ్. రేడియోగ్రఫీ. ఇతర యంత్రాలు. ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చి. వైద్యులు షిఫ్టుల వారీగా విధులు నిర్వహించడం వల్ల 24 గంటల పాటు రోగులకు అత్యవసర సేవలు అందుతాయి.

# గతంలో ఎస్సి వర్గీకరణ చేసి సామాజిక న్యాయం పాటించింది చంద్రబాబే ఇప్పుడు వర్గీకరణ చేసేది కూడా చంద్రబాబే అందుకే మాదిగల కృతజ్ఞత యాత్ర

కర్నూల్ టౌన్ **(అఖండ భూమి)**



కృతజ్ఞత యాత్రలో భాగంగా 10/09/2024 కర్నూల్ టౌన్ చేరుకున్న యాత్ర సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు వెంకటేశ్వరావు మాదిగ పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగలను చంద్రబాబు చీలుస్తున్నారని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులు విమర్శించిన సామాజిక న్యాయం పక్షాన నిలబడి ఎస్సీ వర్గీకరణ చంద్రబాబు చేయబట్టే మాదిగ ఉపకులాలకు 25వేల ఉద్యోగాలు గతంలో వచ్చాయని ఇప్పుడు సుప్రీం తీర్పు వెలువడిన వెంటనే అమలు చేస్తానని మాదిగలకు భరోసా ఇవ్వటమే కాకుండా గతంలో ఎన్నడూ



లేని విధంగా మాదిగలకు రాజకీయ ప్రాథమిక కల్పించిన చంద్రబాబు యావత్ మాదిగ జాతి తరపున కృతజ్ఞతలు తెలుపుతూ ఆగస్టు 16న హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు మాదిగల కృతజ్ఞత యాత్ర చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా ఈరోజు కర్నూల్ అంబేద్కర్ భవన్ వద్దకు చేరుకోవడం జరిగిందని ఆయన తెలిపారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై రాష్ట్రలకు అధికారాలు ఇస్తూ ఆగస్టు 1న సుప్రీం నాయ ధర్మసనం ఇచ్చిన తీర్పు భారతదేశ సామాజిక ఉద్యమాల చరిత్రలోనే గొప్ప తీర్పు అని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని 59 కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందాలన్నా లక్ష్యంతో గత 30 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేశామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులు కోర్టులో ఎన్ని అడ్డంకులు సృష్టించిన చివరికి న్యాయమే గెలిచిందని వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు ఎస్సీల్లో ఆర్థికంగా ఎదిగిన సంపన్న కులాలు ఈ తీర్పును వ్యతిరేకిస్తూ భారత్ బంద్కు పిలుపునిచ్చిన ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా వాళ్లకు మద్దతు ప్రకటించలేదని వాస్తవాన్ని గ్రహించి సామాజిక న్యాయ వ్యతిరేక ఉద్యమాలు చేయడం సరైనది కాదని హితవు పలికారు బెజవాడలో బుడమేరు ముంపునకు గురైన వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను మంత్రులను కదిలించి గత పది రోజులుగా అక్కడే నీళ్లలో ఉండి యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు చేపడుతున్న ముఖ్యమంత్రి కి విజయవాడ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఆయన కృషి అభినందనీయం అన్నారు హుదాద్ తుఫాన్లో విశాఖపట్నం ప్రజలకు తమ సహాయాన్ని గుర్తుపెట్టుకున్నారని అదే విధంగా విజయవాడ ప్రాంతానికి పూర్వయోగం తీసుకురావాలని వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్యమంత్రిని కోరారు అనంతరం కర్నూల్ జిల్లా డిఆర్ఓ గారికి జిల్లా మాదిగల సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు

ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ తెలుగు రాష్ట్రాల చైర్మన్ ఏపీఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాది పోగు నవీన్ మాదిగ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ జిల్లా నాయకులు టైలర్ రాముడు జిల్లా అధికార ప్రతినిధి %ఎ% జయన్న మాదిగ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ జిల్లా కన్వీనర్ విజయుడు జిల్లా పరిధిలో ఉన్న అన్ని మండలాల నాయకులు ఆరెకంటి రాజు జయరాజు వినోదు చంటి నేపాల్ తదితరులు పాల్గొన్నారు

# వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఆవరణలో బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐలమ్మ ధైర్యసాహసాలు, చైతన్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, వసతి గృహం సంక్షేమ అధికారులు చక్రధర్, సతీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్

## - గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి

భద్రాచలం **(అఖండ భూమి)**



భద్రాచలంలో నిమజ్జన ఏర్పాట్లను ఆకస్మికంగా పరిశీలించిన ఓ.ఎస్.డి పారితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పారిశుద్ధ పనులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తుల కొరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజాయితగాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుండడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటం వలన ప్రజలు కరకట్టవైపు రాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

# బీడీ పేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**

కామారెడ్డి జిల్లా బీబీ పేట మండల కేంద్రంలో మండలంలో నేడు రజక సంఘం ఆధ్వరంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు మండల అధ్యక్షులు మౌనం పాటించడం మల్లు గారి గౌరయ్య వేముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్ర వెల్లి గ్రామ యువకుడు ఆత్మహత్య

బెల్లంపల్లి **(అఖండ భూమి)**



చంద్ర వెల్లి గ్రామానికి చెందిన కాంపెల రాము వయసు 28 సంవత్సరాలు అను అతడు సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం గడిపేవాడు,గత కొన్ని రోజుల క్రితం ఆ యొక్క సెంట్రింగ్ వర్క్ లో నష్టం రావడంతోటి ఆ యొక్క పని మానేసి కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు,అదే క్రమం లో అప్పటినుండి తాగుడుకు బానిసై,తాగిన సమయంలో పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ మానసికంగా కుంగిపోయినాడు అని, తాగినప్పుడల్లా నేను చచ్చిపోతానని చెప్పితే ఇంటి వాళ్ళు సంజాయించి చెప్పేవారు,గత మూడు నెలల క్రితం కూడా నేను చచ్చిపోతా అని చెప్పి మద్యం సేవించిన మైకంలో నేను చనిపోతానని చెప్పి పురుగుల మందు డబ్బా తీసుకొని రాకపోతే ఇంట్లో వాళ్ళ అత్తని కాపాడినారు. అదే క్రమం సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీర తీసుకొని ఫ్యాన్ కు ఉరి వేసుకొని చని పోయాడు.అని చెప్పి ఫిర్యాదు ఇవ్వగా దాని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# తొలితరం భూపోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి రజక సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి అంజలి ఘటించారు... అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జ్వలించిన నిప్పుకణిక అని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత అని కీర్తించారు. తెలంగాణ తెగువకు చిరునామాగా నిలిచిన వీర వనిత అని, మహిళా లోకానికి స్పూర్థి ప్రధాత అని వర్ణించారు.తెలంగాణ తెగువకు చిరునామాగా నిలిచిన వీర వనిత అని, మహిళా లోకానికి స్పూర్థి ప్రధాత అని చెబుతూ.. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వారికి మా ఘన నివాళులు తెలియజేస్తున్నామని రాసుకొచ్చారు. కాగా వరంగల్ జిల్లా పాలకుర్తికి చెందిన చాకలి ఐలమ్మ అలియాస్ చిట్యాల ఐలమ్మ దొరల పెత్తనాన్ని ఎదిరించి, రజాకార్లను తరిమికొట్టి వీరవనితగా పేరు తెచ్చుకుంది. తొలి భూపోరాటానికి నాంది పలికి, దొరలపై విజయం సాధించింది. ఆమె చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెంది, ప్రజా పోరాటాలను స్పూర్తిగా నిలిచింది. ఇవాళ ఆమె 39వ వర్ధంతి వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పలువురు నాయకులు నివాళులు అర్పించారు.

# జాతికుంత చెరువు మరమ్మత్తులు చేపించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి **(అఖండ భూమి)**





బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు 25వ వార్డ్ బెల్లంపల్లి పట్టణంలో గల జాతికుంట చెరువు నిండి ప్రమాదకరంగా మారడంతో చెరువు తెగే ప్రమాదంలో వచ్చినప్పుడు ఎమ్మెల్యే గడ్డం వినోద్ సందర్శించి బెల్లంపల్లి మున్సిపల్ అధికారులకు ఆర్డీవో,ఇరిగేషన్ డిఈ,ఏ ఈ,మరియు రైల్వే అధికారులకు తూము రిపేరు చేసి నీటిని వదలాలని ఆదేశించారు.బుధవారం రోజు అధికారులు తూము రిపేరు చేసి నీరుని వదిలారు అదేవిధంగా ప్రజలకి ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలని తూముని మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. జాతికుంట చెరువు తూము రిపేరు చేసి నీటిని వదలడంతో ప్రమాదం నుంచి విముక్తి చేసినందుకు 25వ 9వ వార్డు ప్రజలు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్డీవో,మున్సిపల్ కమిషనర్ అధికారులు,డి ఈ,ఏఈ. కౌన్సిలర్ బండి ప్రభాకర్,పట్టణ మాజీ అధ్యక్షులు కంకటి శ్రీనివాస్, 25వ వార్డ్ కౌన్సిలర్ సుజాత,కౌన్సిలర్ రాములు నాయక్,శ్యామ్ శారద, సత్యనారాయణ,రాజయ్య, పాషా,వేముల రామచందర్, శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

## నిమజ్జన ర్యాలీ లకు డిజే అనుమతి లేదు- ఎస్ ఐ ఆంజనేయులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఎస్ ఐ ఆంజనేయులు దోమకొండ బుధవారం రోజు మండల కేంద్రంలోని, గ్రామ పెద్దలు, అన్ని సంఘాల నాయకులు, యువకులు, వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు, నిర్వాహకులు మండపాల నిర్వహణలో బాధ్యతగా ఉండాలని, నిమజ్జనానికి డిజె లకు అనుమతి లేదని, నిమజ్జనం రోజున నిర్దేశిత క్రమసంఖ్య ప్రకారం ర్యాలీలో నడుచుకోవాలని, నిమజ్జనం ఒక్క రోజులోనే ముగించాలని, అందరూ పోలీసులకు సహకరించాలని తెలిపినారు.

# 74 వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు...

## అనీమియాతో బాధపడుతున్న వృద్ధురాలికి సకాలంలో రక్తం అందజేత...

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని న్యూరో వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న సరస్వతి (80) వృద్ధురాలికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు 74వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నానని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి బలహీనతలు ఏర్పడడం జరగదని చాలామంది రక్తదానం చేయడానికి సంకోచించడం జరుగుతుందని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలన్నారు. ప్రపంచంలో వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతాదృక్పథంతో,మంచి మనసుతో రక్తదాతలు ముందుకొచ్చి సకాలంలో రక్తాన్ని అందిస్తేనే ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు.రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 కు తెలియజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,సలహాదారులు వెంకటరమణ,బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ నూర్ సింగ్ లు పాల్గొనడం జరిగింది.

# ప్రజల కోసం పోరాడే వాళ్లే ఐలమ్మ వారసులు

## కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి

సూర్యాపేట **(అఖండ భూమి)**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట కొత్త స్టాండ్ వద్ద మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఫోటోకు పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బందూకు చేతబట్టి బందగితో కలిసి నడిచి సాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం చేశారని అన్నారు తన భూమిని కాపాడుకోవడం కోసం ఎర్రజెండా చేతబట్టి విసునూరు దొరను ఎదిరించి కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాయుధ ఆయుధ పోరాటం చేసిన వీరనారి సాకలి ఐలమ్మని అన్నారు అలాంటి ఐలమ్మ పోరాట స్పూర్తితో నేడు ఎర్ర జెండా బట్టి ఎవరైతే ప్రజల కోసం ప్రజా సమస్యలపై పోరాడుతారో వారి నిజమైన వారసులని అన్నారు , ఐలమ్మ పోరాటం త్యాగం వీరత్వం ప్రపంచ చరిత్రలోనే ఒక గొప్ప చరిత్రని సృష్టించిందని అలాంటి వీరనారిని ఒక కులం కోసం మతం కోసం వ్యక్తిగత స్వార్థాల కోసం వాడుకోవడం సరైనది కాదని ఐలమ్మ అంటే పోరాటం అని తాను కుల మతాలు లేని సమాజం కోరుకున్న విప్లవ వీరనారని కమ్యూనిస్టు యోధురాలని అన్నారు , ఆమె వారసులమని చెప్పుకునే వాళ్ళు తమ ఐలమ్మ పోరాట స్పూర్తిని వారసత్వంగా మలుచుకొని ప్రజల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగన్న గొడ్డలి నరసన్న %ూాఔ% సహాయ కార్యదర్శి సూరం రేణుక ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎస్కే సయ్యద్, మోహన్, బాలస్వామి పిడిఎస్యు నాయకులు ప్రవీణ్, పద్మ గుండ గాని రేణుక పద్మ పిఓడపల్లి జిల్లా నాయకులు సంతోషిమాత తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## ఆ విఘ్నేశ్వరుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

## పేటలో వాడ వాడలా గణేష్ మండపాల వద్ద పెద్ద ఎత్తున పూజలు అన్నదానాలు

సూర్యాపేట **(అఖండ భూమి)**





గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు కెక్కిరేణి నాగయ్య, కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, 37వ వార్డు కౌన్సిలర్ బైరు శైలేందర్, బత్తిని నాగరాజులు అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాలుగవ రోజు పట్టణంలోని తాళ్ళగడ్డలో బైరు యువసేన, 45వ వార్డులో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, 37వ వార్డులో రాచకొండ దయాకర్, కిషన్గాంజ్ మార్కెట్లో బత్తుల నాగరాజుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను వారు ప్రారంభించి మాట్లాడారు. తొమ్మిదిరోజుల పాటు నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్నారు. మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వినాయకుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో తుల తూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాళ్ళగడ్డలో బైరు వెంకన్న, కెక్కిరేణి శ్రీనివాస్, బైరు సాయికిరణ్, ఫణి, నిఖిల్, బైరు రాజేష్, బూర సతీష్, తాళ్ళపల్లి మల్సూర్, బొడ్డు సాయికృష్ణ, 45వ వార్డులో పిశిక వీరయ్య, నూకల వెంకటరెడ్డి, కుక్కడపు భిక్షం, సంగిశెట్టి వెంకటేష్, సందీప్, 37వ వార్డులో రుద్రంగి రవి, గునగంటి నాగేందర్, టైసన్ శ్రీనివాస్, ఖమ్మంపాటి మధు, శ్రీనివాస్, మహిత్ సాయి, అనంతుల సాయి, గునగంటి సాయి, బైరోజు మహేష్, శ్రీకాంత్, మహ్మద్ ఫర్వేజ్, సోహెల్, మహేష్, కౌశిక్, కిషన్ గంజ్ కూరగాయల మార్కెట్లో కౌన్సిలర్ వెలుగు వెంకన్న, గుగులోతు కాల్రాం, సైదులు, గంగపురపు నవీన్, పోకల ఉదయ్మై, గుగులోతు కోటి, పావని, అఖిల, బానోతో కోటేష్, రెడ్యానాయక్, శ్రీనివాస్, వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

# సివిల్ రైట్స్ డే ప్రతిమాసం నిర్వహించాలి.

## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్.బక్కి వెంకటయ్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి **(అఖండ భూమి)**






జిల్లాలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం రోజున %×ణూజ% లోని సమావేశ మందిరంలో లాండ్ సర్వీసెస్, అట్రాసిటీ పైన కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ మాసం చివరి రోజున సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జరిగిన ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న అట్రాసిటీ కేసులు, భూ సంబంధ కేసులు, సర్వీస్ మాటర్స్ లకు సంబంధించిన వాటిపై ఒక నెల లోపు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు కమిషన్ పర్యటిస్తున్నదని చెప్పారు. జిల్లా స్థాయి సమావేశ వివరాలను కమిషన్ కు తెలియపరచాలని పేర్కొన్నారు. కేసుల పూర్వాపరాలను పోలీసు అధికారులు పరిశీలించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీ దారులను గౌరవించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గురుకులాలను అధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించాలని చెప్పారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు సంబంధించిన వసతి గృహాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ల రక్షణ కోసం కమిటీ పనిచేస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన వారికి నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తున్నామని తెలిపారు. భూములకు సంబంధించిన కేసులు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోలీస్ శాఖ ద్వారా నమోదైన కేసుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పలు కేసులకు సంబంధించి పలువురు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి పలు సమస్యలు విన్నవించారు. కమీషన్ సభ్యురాలు నీలాబాయి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువు కోవడం ద్వారా చట్టాలు తెలుసుకోవచ్చని అన్నారు. కమిషన్ సభ్యుడు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, నిజమైన అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని అన్నారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, న్యాయం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీవోలు రంగనాథరావు, ప్రభాకర్, డీఎస్పీలు శ్రీనివాసులు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు, పలువురు సమావేశంలో పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీ... వ్యక్తికి తీవ్ర గాయాలు


రామసముద్రం **(అఖండ భూమి)**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రం చెంబకురు రోడ్డు లోని అమరావతి కాలేజ్ వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొనడంతో పెద్దకురుపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో రామసముద్రం ఆసుపత్రి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉ ండడంతో అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

## లారీ ఓనర్ డ్రైవర్స్ అసోసియేషన్ వినాయక ఉత్సవ వేడుకలు..

(అనకాపల్లి జిల్లా) నర్సీపట్నం, **(అఖండ భూమి)**



స్థానికంగా బలిఘట్టం వెళ్ళు మార్గంలో పెద్ద చెరువు వద్దగల లారీ ఓనర్ డ్రైవర్స్ అసోసియేషన్ లారీ యార్డు నందు కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ వేడుకలను అతి ఘనంగా జరుగుతున్నట్టుగా తెలియపరిచారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు ద్వితీయ కుమారుడు చింతకాయల రాజేష్ బాబు గారు హాజరవ్వడం జరిగిందని తెలియపరిచారు. అలాగే కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం పురప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియపరుస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్ ప్రెసిడెంట్ కట్ట భూషణం, సెక్రటరీ గోవిందం, కోశాధికారి లంక జన వెంకటరమణ మరియు పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు అని తెలియపరచడం జరిగింది.

## జమ్మా దేవి పేట గ్రామంలో పీఎం జన్ మన్ కార్యక్రమంపై గ్రామసభ

గొలుగొండ అనకాపల్లి జిల్లా **(అఖండ భూమి)**



అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం గ్రామపంచాయతీ శివారు గ్రామం జమ్మదేవి పేట గ్రామంలో స్థానిక సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పీఎం జన్ మన్ కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ పి ఎం జన్ మన్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ పథకం ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి సంపూర్ణ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా గణపతి వేడుకలు!

పుల్లలచెరువు **(అఖండ భూమి)**

సిద్దెన్నపాలెం గ్రామములో గణపతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి వినాయకస్వామిని వాడ వాడ ఊరేగిస్తూ ఆ గణపతి దీవెనలుఅందుకొంటూ ఊరు వాడ సంబరాలు చేసుకుంటున్నారు అన్నదాన భోజనం కార్యక్రమం వైసీపీ నాయకులు మూఢమాంచుబాలేయోగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ గడ్డం సుబ్బయ్య పాలొగొన్నారు సిద్దన్న పాలెం ప్రజలు మరియు రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆ గణపతి కోరుకోడం జరిగింది

## వరద బాధితులకు కుప్పాల బ్రదర్స్ 50,000 విరాళం.

అమలాపురం **(అఖండ భూమి)**



ఇటీవల రాష్ట్రంలో విజయ వాడ తదితర ప్రాంతాలలో భారీ వర్షాలు వరదలు మూలం గా ముంపు బారిన పడిన ముంపు బాధితులసహాయార్థం స్థానిక విశ్వం వాయిన్ దినపత్రి క స్టాప్ రిపోర్టర్ కె.వెంకటేశ్వర రావు,గణేష్ కిరాణా కుప్పాల బ్రదర్స్ రూ 50 వేలరూపాయల
చెక్కును ముఖ్యమంత్రి సహా య నిధికి మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు అందించా రు.ప్రతి ఒక్కరూ ముంపు బాధితుల సహాయక చర్యల నిమిత్తం ఉదారంగా విరాళాలు అందించి ఆదుకోవడం సంతోష దాయకమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.కె వెంకటేశ్వరరావు బ్రదర్స్ ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అభినందించారు.

## బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం పిఠాపురామచంద్రపురంలో లాంఛనంగా ప్రారంభించిన



## అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి

అనపర్తి **(అఖండ భూమి)**

అనపర్తి మండలం పిరారామచంద్రపురంలో ఇంటింటికి వెళ్ళి మొట్టమొదటిగా బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమం లాంఛనంగా ప్రార%శీ%భించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ శివరామకృష్ణంరాజు,అనపర్తి నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పిరారామచంద్రపురం గ్రామ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గర్భిణీలకు పాలు రొట్టెలు పంపిణీ



గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం వైద్యాలయంలో ఈరోజు ఆసుపత్రికి విచ్చేసినటువంటి గిరిజన ప్రాంత గర్భిణీ స్త్రీలకు ఏ ఎల్ పురం శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పాలు. రొట్టెలు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు మరియు వైద్యులు హరిప్రవీణ్, గాయత్రి. చేతులమీదగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,సత్యసాయిసేవా సమితి సభ్యులు పాల్గొన్నారు

## వరద బాధితులకు ఇందు పల్లి గ్రామస్తులు ఆర్థిక సాయం...

అమలాపురం **(అఖండ భూమి)**



ఇటీవల రాష్ట్రంలో విజయ వాడ తదితర ప్రాంతాలలో భారీ వర్షాలు వరదలు మూలం గా ముంపు బారిన పడిన బాధి తుల సహాయార్థం ముఖ్య మంత్రి సహాయ నిధికి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇందుపల్లి గ్రామానికి చెందిన ఆకెళ్ళ నారాయణ మూర్తి నేతృత్వంలో విరాళాలు సేకరించారు.ప్రతి చోట్ల ప్రజా సేవలో ముందుండే శ్రీ విధ సేవా సంస్థ తన వంతు సాయంగా కొంత విరాళం అందించింది.సేకరించిన విరాళాలును మంగళవారం డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్
రావిరాల మహేష్ కుమార్ కు 15,000.00 చెక్కును శ్రీ విధ సేవా సంస్థసంస్థ చైర్మన్ పొల మూరి ప్రసాదరావు అంద జేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు ఇందుపల్లి గ్రామ ప్రజలు తరు పున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లోనాగిరెడ్డి తాతాజీ , అడపా కృష్ణమూర్తి(సిద్ధ), వుర్రింక రాఘవయ్య ( రాజేష్), దాశం బాలకృష్ణ, బండి నాగార్జున తదితరులు

## జీవో నెంబర్ 85 రద్దు చేయాలంటూ కృష్ణా దేవి పేట వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన



గొలుగొండ అనకాపల్లి జిల్లా**(అఖండ భూమి)**

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ యల్ పురం వైద్యాలయంలో నల్లబెట్టిలతో నిరసన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినజీవో నెంబర్ 85 రద్దు చేయాలంటూ కృష్ణ దేవి పేట వైద్యాధికారులు డాక్టర్ ఎన్.హరి ప్రవీణ్, ఎస్ గాయత్రి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రభుత్వ వైద్యాధికారులు బ్యాడ్జీలు ధరించి నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 85తో క్లినిక్ లో 15% నాన్ క్లినిక్ లో పనిచేస్తూనవారికి 30 శాతానికి కుదించడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నాన్ క్లినిల్ లో పనిచేసేవారికి 50 శాతం, క్లినిక్ లో పనిచేసేవారికి 30శాతం ఉ ండేదన్నారు. దీంతో ప్రస్తుత జీవోతో శాతాన్ని తగ్గించటంతో పాటు అనేక బ్రాంచ్ లు ఉన్న వాటిని 5బ్రాంచులుగా కుదించడం దారుణం అన్నారు.11,12, తేదీలలో వైద్య సేవలు కు అంతరాయం లేకుండా నిరసన కొనసాగుతామని.13 వ తేదీన అత్యవసర సేవలు తుప్పా మినహా మిగిలిన సేవలు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు.15న ఛలో విజయవాడ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు.16 తేదిన పూర్తి స్థాయిలో నిరవధిక నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎంలు. స్టాఫ్ నర్సులు.పలువురు వైద్యులు పాల్గొన్నారు

## రామరాజుపాలెం తాత్కాలిక వంతెన మరమ్మతులు

### ఉధృతంగా ప్రవహించే వాగుల్లో ఎవరు దిగవద్దు

### ఇన్చార్జి తాసిల్దార్" సీతారాం"

కొయ్యూరు అల్లూరి జిల్లా **(అఖండ భూమి)**





బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా కురిసిన వర్షాలు నేపథ్యంలో కొట్టుకుపోయిన రామరాజుపాలెం తాత్కాలిక వంతెన ను జాతీయ రహదారి నిర్మాణపు సంస్థ మరమ్మతులు పనులు మంగళవారం మొదలుపెట్టింది. తాత్కాలిక వంతెనకు గండి పడడంతో దానిని పూడ్చే పనులు చేసినప్పటికీ ఉధృతంగా నీరు ప్రవహించడంతో ఆ ప్రాంతంలో వాహనాలు కానీ ప్రజలు కానీ ఎవరు సాహసించి నదులు దిగవద్దని మండల ఇంచార్జ్ తాసిల్దార్ సీతారాం ఇప్పటికే తెలియజేశారు. అయితే తుఫాను నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించడంతో ఆ ప్రాంతంలో ఉద్యోగాలు చేసే ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు కానీ బుధవారం నుండి యధావిధిగా పాఠశాలలకు వెళ్లాల్సి రావడంతో పి మాకవరం, నడింపాలెం, శరభన్నపాలెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉ పాధ్యాయులు, అలాగే కాట్రగడ్డ వెలగల పాలెం తీగల మెట్ట బట్టపనుకుల వెలగల పాలెం శరభన్నపాలెం పి మాకవరం ఎంపీయుపి పాఠశాలలో ఉపాధ్యాయులు ఎలా వెళ్లాలో అర్థం కాని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు రామరాజుపాలెం ,పి మాకవరం వాగుల వద్ద రెండు చోట్ల కూడా ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది అయితే శరభన్నపాలెం, నడింపాలెం తదితర ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయుడు చింతపల్లి లేదా కొయ్యూరు మీదుగా వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ పీమాకవరం ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉ పాధ్యాయులు ఈ విధంగా వెళ్లే అవకాశం లేకుండా పోయింది. దీంతో ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయాల కోసం వేచి చూసే పరిస్థితి ఆయా ప్రాంత ఉపాధ్యాయులకు ఎదురవుతుంది గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి క్రాంతి కుమార్ ను అఖండ భూమి ప్రతినిధి ఈ ప్రాంత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల యొక్క పరిస్థితిపై వివరణ కోరగా వాగులు దాటి వెళ్లే పరిస్థితి లేనందున ఆ విషయాలను ఉన్నదా అధికారులు దృష్టికి తెలియజేయడం జరుగుతుందని తదుపరి అధికారులు తీసుకునే నిర్ణయం పై ఆధారపడి ఉంటుందని ఆయన సమాధానం ఇచ్చారు. దీంతో ఉ న్నతాధికారులు ఆదేశాలు కోసం ఎదురు చూడటం తప్ప చేసేదేమీ లేకపోవడంతో ఆ ప్రాంత ఉపాధ్యాయులు మిన్నకు ఉండిపోయారు